RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 16 ISSUE NO : 16 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | గురువారం, జూలై 3, 2025 Thursday, July ,3, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## అమర్‌నాథ్ యాత్రకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు..!

**న్యూఢిల్లీ,జులై,02:** పహల్గామ్ ఉగ్రదాడ నేపథ్యంలో గట్టి భద్రత మధ్య బుధవారం అమర్‌నాథ్ యాత్రకు సంబంధిం తొలి బృందం జమ్మూ నుంచి బయలుదేరుతోంది. 38రోజుల పాటు సాగే ఈయాత్ర గురువారం లాంఛనంగా ప్రారంభం కానుంది. శ్రీ అమర్‌నాథ్ జీ పుణ్యక్షేత్ర బోర్డు చైర్మన్ కూడా అయిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం పహల్గామ్ మరియు బల్తాల్‌లోని బేస్ క్యాంపుల నుంచి యాత్రికుల మొదటి బృందాన్ని జెండా ఊపి ప్రారంభిస్తారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత తీవ్రమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. పహల్గామ్, బల్తాల్ నుంచి యాత్రా మార్గాన్ని నో–ఫ్లై జోన్‌గా ప్రకటించారు. భద్రత కోసం దాదాపు 600 అదనపు కంపెనీ పారామి లిటరీ దళాలను మోహరి ంచారు. ఇది ఇప్పటి వరకు యాత్ర కోసం ఈ రేంజ్‌లో ఎప్పుడూ భద్రతను మోహరించలేదు. మరో వైపు,ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రికుల సంఖ్యలో తగ్గుదల కనిపిం చిందని అధికారులు చెప్పారు. తీర్థయాత్ర సజావుగా సా గేందుకు ఆరోగ్యం, నీటి సరఫరా, విద్యుత్ వంటి కీలక విభాగాల నుంచి వందలాది మంది జమ్మూ కాశ్మీర్ ఉద్యోగులు ఇందులో పాల్గొంటారు.



## ఏడాదిలో ఏదో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో..

# పని చేయండి


## వైద్యులకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి...!

### ప్రైవేట్‌కు ధీటుగాప్రభుత్వ ఆసుపత్రులను సిద్ధం చేస్తాం

### ఏఐజీ ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్,జులై,02,తెలంగాణ దిశ:** ఏడాదిలో ఏదో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయండని వైద్యులకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో ఉండే వైద్యులు కూడా అప్పుడప్పుడు హైదరాబాద్ వస్తున్నారని, వారు నిమ్స్ లాంటి ఆసుపత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆసుపత్రులను సిద్ధం చేస్తాం అని, త్వరలో 25 ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని సీఎం తెలిపారు. బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్ప త్రిని అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. 'ప్రజలకు రెండో అతిపెద్ద ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చిన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి అభినందనలు. తెలంగాణ, హైదరాబాద్‌కు నాగేశ్వర్ రెడ్డి గొప్పపేరు తీసుకొచ్చారు. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చింది. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి నా వంతు ప్రయత్నం చేస్తా. 66 దేశాల నుంచి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు రావడం మనకు గర్వకారణం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నాం. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుంది. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తాం. త్వరలో 25 ఆస్పత్రులు అందుబాటులోకి వస్తున్నాయి. వైద్యులకు నా విజ్ఞప్తి, ఏడాదిలో ఒక్క నెల ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయండి. విదేశాల్లో ఉండే వైద్యులు కూడా అప్పుడప్పుడు ఇక్కడికి వస్తున్నారు. వాళ్లు కూడా నిమ్స్ లాంటి ఆస్పత్రుల్లో సేవ చేసేలా ఏర్పాట్లు చేయండి. వైద్య విద్య చదివిన వాళ్లకు విజ్ఞప్తి, ఒక్క నెల ఏదో ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో సేవ చేయండి. విద్యా వైద్యంకి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నాం. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు, రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించాం' అని సీఎం రేవంత్ చెప్పారు.



## ఇక అధికారికంగా మాజీ సీయం రోశయ్య జయంతి వేడుకలు

### ఉత్తర్వులు జారీచేసిన రేవంత్ సర్కార్

**హైదరాబాద్,జులై,02,తెలంగాణ దిశ:** ఉమ్మడి ఎపిలో 16సార్లు ఆర్థిక మంత్రిగా ప్రజాపద్దుల శిల్పిగా.. శాసన సభలోప్రతిపక్షం పాలిట వికట కవిగా– సర్కారుకు గొంతు పెగలని ప్రశ్నలు సంధించే రాజకీయ దురంధరుడు గా..శాంతి ప్రవచనలతో మృదుస్వభావిగా.. మాటల తూటాల జడివా నతో.మహోగ్ర పదాలరుధిర ధారతో.. ప్రత్యర్థి రాజకీయ నేతలగుండెల్లో జల్లు సృష్టించే.. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం పాత్రలోనూ ఈ పల్నాడు బిడ్డ ఎక్కడా తగ్గలేదు. అందుకే.. అ రుదైన గౌరవంతో తెలంగాణ ప్రభుత్వం కొణిజేటి రోశయ్యను నేటి తరాలకుయాదిచేస్తోంది. ఆయన జయంతి వేడుకలను తెలంగాణలో అధికారికంగా నిర్వహించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించింది. సమైక్య ఆంధ్రప్ర దేశ్‌కు ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఏ ఒక్కరికీ రోశయ్యకు లభించిన గౌరవం దక్కలేదు. జులై4వ తేదీని రోశయ్య జయంతిగా నిర్వహించాలని రేవంత్ రెడ్డిప్రభుత్వం నిర్ణయిం చింది.ఈ మేరకుఉత్తర్వులు కూడా జారీచేసింది.జులై4వ తేదీ రోశయ్యజన్మదినంగా ప్రకటిస్తూ ప్రభుత్వం సమున్నత గౌరవాన్ని అందిం చింది. కాగా, ఇప్పటి వరకు పనిచేసిన కొందరు ముఖ్యమంత్రులజన్మదినాలను జయంతిగా రాజకీయ పార్టీలజరుపుతున్నాయి. మరికొందరి జయంతిని కుటుంబ సభ్యులు లేదా అభిమానులు జరుపు తున్నారు. అలాంటిది రోశయజయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిం చటం కచ్చితంగా అరుదైన గౌరవం అవుతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.




## హాస్టల్స్ విజిట్ క్యాలెండర్ రూపొందించండి

### డిప్యూటీ సీయం భట్టి

**హైదరాబాద్,జులై,02,తెలంగాణ దిశ:** సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల పర్యటన, సమీక్షపై పకడ్బందీ క్యాలెండర్ రూపొందించా లని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజాభవన్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏ అధికారి, ఏ రోజు పర్యటించారు.. వారు పరిశీలించిన అంశాలపై ఎప్పటికప్పుడు నివేదికలు రూపొందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ పర్యటన కార్యక్రమం నిరంతరం సాగాలని, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలను సైతం పర్యటనకు ఆహ్వానించాలని అధికారులకు సూచించారు

## పాక్ లో మరోసారి ఉగ్రదాడి..

**ఇస్లామాబాద్,జులై,02:** పొరుగు దేశం పాకిస్థాన్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు. ప్రభుత్వ వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని రోడ్డు పక్కన అమర్చిన బాంబును పేల్చడంతో ఒక సీనియర్ ప్రభుత్వ అధికారి సహా ఐదుగురు అక్కడికక్కడే మరణిం చారు. ఈ ఘటనలో మరో 11మంది తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఉగ్రవాదులకు స్థావరంగా భావించే బజౌర్ జిల్లాలో బుధవారం ఈ దాడి జరిగింది. ప్రభుత్వ పనులపై వెళ్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు రిమోట్ కంట్రోల్ ద్వారా ఐఈడీని పేల్చారు.



## రిజర్వేషన్లు అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్




**హైదరాబాద్,జులై,02,తెలంగాణ దిశ:** 40శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీకార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఆలోచించండి.. అంతేకానీ బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసుల గురించి కాదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలకు కవిత చురకలంటించారు. పోలవరం–బనకచర్ల నీటి విషయంలోఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు మాట్లాడాలని ఈసందర్భంగా కవిత డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ఇస్తామని అనేక సభలలో ఆపార్టీ నేతలు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణం బీఆర్ఎస్ పార్టీతోపాటు ఖమ్మం జిల్లాకు తీరని లోటన్నారు. మదన్ లాల్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. మదన్‌లాల్ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కవిత భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైలు రోకోకు బీఆర్ఎస్ పార్టీ పిలుపు నిచ్చింది.

## నీవు చెప్పే అబద్ధాల పురాణం గుట్టు రట్టు చేస్తా

### బనకచర్ల అంశం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు

**హైదరాబాద్,జులై,02,తెలంగాణ దిశ:** బనకచర్లఅంశంపై సీఎం రేవంత్ చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలుఅని పేర్కొన్నారు బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు బేసిన్ల గురించి సీఎంకు మినిమం అవగాహన లేదనిమండిపడ్డారు. టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నో ప్రాజెక్టులను అడ్డుకున్నారని, అవన్నీ ప్రజంటేషన్‌లో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. తమ పార్టీ సచ్చిన పామే అయితే.. పదేపదే బీఆర్ఎస్ పేరెందుకు ప్రస్తావిస్తు న్నారన్నారు. తెలంగాణ భవన్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ,బనకచర్ల ప్రాజెక్టు ఎవరి హయాంలో ఏపీకి వెళ్లిందో వివరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావుఓపెన్ ఛాలెంజ్ చేశారు. రేవంత్ కు దమ్ముంటే అసెంబ్లీ సమావేశం నిర్వహించి.. బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు రావాలనిసవాల్ విసిరారు. బనకచర్లపై చర్చించేందుకు బీఆర్ఎ స్ సిద్ధంగాఉందని, రేవంత్ బండారమంతా అసెంబ్లీ సాక్షిగా బయ టపెడతామని తెలిపారు. కానీ.. బనకచర్లపై మాట్లాడేటపుడు మైక్ కట్ చేయకూడదని కండీషన్ పెట్టారు. ప్రగతి భవన్‌లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషంకు ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను ఎందుకు పిలవలేదనిప్రశ్నించారు. బనకచర్లను కేసీఆరే యాక్సెప్ట్ చేశారని కాంగ్రెస్ చెబుతున్న దానిలో నిజం లేదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉనమన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాలు కేంద్రంగా బురద జల్లడమే పనిగా మాట్లాడుతున్నా రని ఆరోపించారు హరీశ్ రావు. ప్రగతి భవన్‌లో పెట్టిన ప్రజంటేషన్ అమరావతిలో తయారు చేసినట్లుగా ఉందని రేవంత్ కు చురకలంటించారు. చంద్రబాబు తరుపున రేవంత్ రెడ్డి ప్రజంటేషన్ ఇచ్చినట్లుగా ఉందంటూ ఎద్దేవాచేశారు.



## క్యాట్ ఆదేశాలను హైకోర్టులో సవాలు చేసిన కర్ణాటక సర్కార్




**బెంగళూరు,జులై,02:** చిన్నస్వామి స్టేడియంలో జూన్ 4న జరిగిన తొక్కిస లాట ఘటన మలుపులు తిరుగుతోంది. ఈఘటనలో 11మంది మృతి చెందడం, పలువురు గాయపడటంతో ఐపీఎస్ అధికారి వికాస్ కుమార్‌పై కర్ణాటక ప్రభుత్వం సస్పెన్సన్ వేటు వేసింది. అయితే ఆసస్పెన్షన్‌ను సెం ట్రల్‌అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మంగళవారం నాడు రద్దు చేయడం మరి ంతఆసక్తిని రేపింది. తాజాగా 'క్యాట్' తీసుకున్న ఈ నిర్ణయాన్ని కర్ణాటక ప్రభుత్వం హైకోర్టులో బుధవారంనాడు సవాలు చేసింది. ఈ విషయాన్ని జస్టిస్ఎస్‌జీ పండిట్ సారథ్యంలోని ధర్మాసనం దృష్టికి అడ్వకేట్ జనరల్ శశికిరణ్ షెట్టి తీసుకువెళ్లారు. తక్షణం విచారణ జరిపాలని కో రారు. దీంతో జూలై3న విచారణ చేపట్టేందుకు ధర్మాసనం సమ్మతి తె లిపింది. తొక్కిసలాట ఘటన అనంతరం బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ దయానంద్‌తో పటు పలువురు ఐపీఎస్ అధికారులపై కర్ణాటక ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. అయితే తన సస్పెన్షన్‌పై వికాస్ కుమార్ 'క్యాట్'ను ఆశ్రయించారు. ఈ క్రమంలో వికాస్ కుమార్‌పై వేసిన సస్పెన్షన్‌ను 'క్యాట్' మంగళవారంనాడు రద్దు చేసింది. ఆయనకు రావలసిన సర్వీసు బెనిఫెట్స్ అన్నీ యథాప్రకారం వర్తింపజేయాలని ఆదేశించింది.ప్రభుత్వం నిర్దిష్ట ఆధారాలు,కారణాలతో కాకుండా యాంత్రిక పద్ధతిలోనే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్టు ట్రిబ్యునల్ అభిప్రాయపడింది.ధర్మాసనం దృష్టికి అడ్వకేట్‌జనరల్ శశికిరణ్‌షెటితీసుకువెళ్లారు. తక్షణం విచారణజరిపాలని కోరారు. దీంతో జూలై 3న విచారణ చేపట్టేందుకు ధర్మాసనం సమ్మతి తెలిపింది. తొక్కిసలాట ఘటన అనంతరం బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ దయానంద్‌తో పటు పలువురు ఐపీఎస్ అధికారులపై కర్ణాటక ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ప్రాథమిక సాక్ష్యాధారాల ప్రకారం స్టేడియం వద్ద 3 నుంచి5లక్షల మంది ప్రజలు గుమిగూడడానికి రాయల్ ఛాలెంజెర్స్ బెంగళూరు (ఆర్సీబీ)దే భాద్యతని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. పోలీసుల నుంచిఆర్సీబీ ఎలాంటి అనుమతి తీసుకోలేదని కూడా పేర్కొంది. పోలీసులపై బాధ్యత నెట్టేయడాన్ని 'క్యాట్' విభేదించింది. పోలీసులు కూడా అందరిలాంటి మనుషులేనని, మెజీషియన్లో, దేవుళ్లో కాదని, వారి చేతిలో అల్లావుద్దీన్ అద్భుతదీపం ఉండదని వ్యాఖ్యానించింది.

# దూలపల్లి పిఏసిఎస్‌కు ఐఎస్ఓ అండ్ హెచ్ వైఎం సర్టిఫికేషన్

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కు ఐఎస్ఓ అండ్ హెచ్ వైఎం సర్టిఫికేషన్ లభించింది. ఈ సందర్భంగా పిఏసిఎస్ సభ్యులు బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దూలపల్లి పిఏసిఎస్ 5 ఏళ్లుగా ప్రజా ప్రయోజనాలకే కట్టుబడి, ఉత్తమ పాలనతో నిరంతరంగా సేవలందించడంతో ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ను అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. 1960లో స్థాపితమైన ఈ బ్యాంక్, గత 5 సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. 2019లో రూ. 24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా, 2024 నాటికి రూ. 56.82 కోట్లకు పెరిగాయన్నారు. అప్పుల జారీ రూ. 21.22 కోట్ల నుంచి రూ. 32.26 కోట్లకు, ఆస్తుల విలువ రూ. 2.9 కోట్ల నుంచి రూ. 9.97 కోట్లకు, లాభాలు రూ. 53 లక్షల నుంచి రూ. 1.25 కోట్లకు పెరిగినట్లు ఆయన తెలిపారు. ఈ బ్యాంక్‌కు చెందిన రెండు భవనాలు, ఐదు గోదాముల ద్వారా వార్షికంగా రూ. 1.53 కోట్ల అద్దె ఆదాయం లభిస్తోందన్నారు. ఈ భవనాలు నాబార్డ్ నుండి రుణంగా పొందిన నిధులతో నిర్మించబడ్డాయని, ప్రస్తుతం బ్యాంక్ నెలకు రూ.1.19 లక్షల ఈఎంఐ చెల్లిస్తుందన్నారు. ప్యాక్స్ నిర్వహణ వ్యవస్థ రైతులకు, ఖాతాదారులకు ప్రయోజనకరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ బ్యాంక్ అభివృద్ధి ఇతర ప్యాక్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. పిఏసిఎస్ అధ్యక్షుడు నరేంద్ర రాజు, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్, పి. మల్లేష్, జి. కృష్ణ యాదవ్, డి. నరేందర్, బి. మధుసూదన్, ఎం. మదన్ రావు, ఏ. సత్యనారాయణ, సీఈవో శ్రీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీలలో పర్యటన : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీలలో పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇంద్రన్న కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలలో పర్యటించి స్థానికులు నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ఆయన సమీక్షించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలకు కనీస అవసరాలైన అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు ఏర్పాట్లు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంటుందని ఆయన స్థానికులకు హామీ ఇచ్చారు. అపరిష్కృత సమస్యలు ఏవైనా ఉంటే స్థానికులు తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో ఆయన పర్యటనలో పాల్గొని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్, రామచంద్రనాయక్, వెంకటరెడ్డి, గాలి నాయుడు, మల్లేష్, గట్టయ్య, శివ నాగరాజు యాదవ్, ప్లంబర్ శీను, రవి, శ్రీరామ్ రెడ్డి, కురమయ్య, పితాని శ్రీనివాస్, మహిపాల్, అంజి, కనకరాజు, రామస్వామి, మోహన్ రెడ్డి, నవ్య, సరితా రెడ్డి, సత్యవతి, ధనలక్ష్మి, సరిత, రాధా, విజయ, లక్ష్మి, మాధవి, ఇంద్ర, హైమది, జాజి చారి, సునీల్, భాష, వెంకట్రావు, ఎల్లయ్య, స్వామి, రాందాసు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నెల 4న కాంగ్రెస్ గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలి





**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా జులై 4న లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి, డివిజన్ అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కోరారు. బుధవారం హెచ్ఎఎల్ కాలనీ గాజుల రామారంలోని సిటీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, సమన్వయకర్తలు శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏపి. మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సభకు ముఖ్య నాయకులు అందరూ హాజరై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, ఐఎన్ టియుసి నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోలో మరిచిపోయిన నగదును రెండు గంటల్లో ఇప్పిచ్చిన పోలీసులు



**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** ప్రసూతి కొరకు ఆటోలో ఆసుపత్రి వెళుతున్న నిండు గర్భిణీ రూ. 50 వేల నగదు తో కూడిన బ్యాగును ఆటోలో మరిచిపోయి ఆందోళనతో జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించింది. ఫిర్యాదు అందిన క్షణాలలోనే అప్రమత్తమైన జీడిమెట్ల పోలీసులు సాంకేతికతను ఆసరా చేసుకుని కేవలం రెండు గంటల లోపే ఆటోతో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని మహిళ మరిచిపోయిన నగదు బ్యాగును తిరిగి ఆమెకు ఇప్పించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గాజులరామారం చంద్రగిరి నగర్ కు చెందిన అనిత నిండు గర్భిణీ. ఆమెకు బుధవారం రాత్రి ప్రసవించడానికి అవకాశం ఉందని వైద్యులు నిర్ధారించడంతో తన సోదరితో కలిసి ఉదయం చంద్రగిరి నగర్ నుండి సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి వెళ్లడానికి ఆటోలో బయలు దేరింది. మధ్యలో షాపూర్ నగర్ లో దిగి మరో ఆటో పట్టుకొని సూరారం వెళ్లవలసి ఉంది. అయితే ఆసుపత్రికి వెళుతున్న హడావుడిలో తాము తెచ్చుకున్న నగదు బ్యాగును ఆటోలోనే మరిచిపోయి ఆటో దిగి వెళ్ళిపోయారు. అనంతరం కొద్దిసేపటికే తేరుకొని తాము తెచ్చుకున్న నగదు బ్యాగు ఆటోలోనే మర్చిపోయిన విషయం గుర్తుకు వచ్చి చూసేసరికి ఆటో డ్రైవర్ ఎటో వెళ్లి పోయాడు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన అనిత తన సోదరిని వెంట బెట్టుకొని స్థానిక జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వెళ్లి పోలీసుల వద్ద తన గోడును వెళ్ళబోసుకుంది. ఆటోలో మరిచి పోయిన రూ.50 వేలు డెలివరీ ఖర్చుల కోసం సమకూర్చు కున్నానని తనకు సహాయం చేయాలని పోలీసులను అభ్యర్థించింది. హడావుడిలో తాను ఆటో నెంబర్ కూడా చూడలేదని ఆమె పోలీసులకు బ్యాగులో రూ. 50 వేలతో పాటు మూడు గ్రాముల బంగారు గాజులు కూడా మర్చిపోయింది. దీంతో పోలీస్ ఇన్ స్పెక్టర్ మల్లేష్, ఇతర పోలీస్ సిబ్బంది అప్రమత్తమై టెక్నాలజీ సహకారంతో విస్తృత గాలింపులు చేపట్టి కేవలం రెండు గంటల్లోనే ఆ ఆటోతో పాటు ఆటోను గుర్తించ అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అతను డబ్బుతో కూడిన బ్యాగును పోలీసులకు అప్పగించారు. డబ్బుతో పాటు మూడు గ్రాముల బంగారు గాజులు కూడా బ్యాగులోనే ఉండిపోయాయి. సమయస్ఫూర్తిగా వ్యవహరించి పోగొట్టుకున్న డబ్బును గంటల వ్యవధిలోనే తిరిగి బాధితురాలికి అందించిన జీడిమెట్ల పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

# 9న దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలి - సిఐటియు



**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం దేశ వ్యాప్త సమ్మె గోడ పత్రికను విడుదల చేశారు. ఈనెల 9న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నేత ఎం. చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. ప్రగతి నగర్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గోడ పత్రికను విడుదల చేసిన సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కార్మిక లోకానికి ఆయన పిలుపు నిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మున్సిపల్ యూనియన్ నాయకులు చెన్నయ్య, సత్యనారాయణ, నాగ శేషు, నరసింహ, బాలస్వామి, నర్సింగరావు, రమేష్, మనీ, లక్ష్మి, యాదమ్మ, వెంకటమ్మ, బుజ్జమ్మ, అలివేలు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న కాంగ్రెస్ గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలి





**ఉప్పల్, జూలై 02, (తెలంగాణ దిశ):** జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున కార్గే ఈ నెల 4న నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో ఆర్డినేటర్లు గజ్జల కాంతం, శశికళ యాదవ్, మిథున్ రెడ్డి తదితరులు హాజరై మాట్లాడారు. వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నట్టుగా తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారన్నారు. జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నట్టుగా చెప్పారు.
గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, చర్లపల్లి, కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, రజిత పరమేశ్వర్ రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి,ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్, రఫీక్, విజయ్, శ్రీకాంత్ గౌడ్, అంజయ్య, కాప్రా సాయి గౌడ్, కేశెట్టి ప్రసాద్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగ శేషు, ఉప్పల్ యూత్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, కో ఆర్డినేటర్లు సీతారామ్ రెడ్డి, రాజేందర్, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కొత్త అంజి రెడ్డి, బజారు జగన్నాథ్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న కాంగ్రెస్ గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలి



**ఉప్పల్, జూలై 02, (తెలంగాణ దిశ) :** ఈ నెల 4న ఎల్ బి స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మేళనం విజయవంతం చేయాలని ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బుధవారం సూచించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, గడ్డం రవి, యువజన కాంగ్రెస్ మాజీ జాతీయ కో ఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్, నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుకు పరామర్శ



మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కుడి కాలుకు శస్త్ర చికిత్స జరగడంతో వారిని యశోదా ఆసుపత్రిలో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, ఎస్ టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

(హైదరాబాద్, తెలంగాణ దిశ)

# కాలనీ సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి

## జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ కోరారు. బుధవారం కాలనీలోని కమ్యూనిటీ హాల్ వద్ద కాలనీ కార్యవర్గ సమావేశంలో కార్యవర్గం పలు నిర్ణయాలను తీసుకుంది. ప్రధానంగా కాలనీలోని అన్ని అంతర్గత రోడ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. జర్నలిస్ట్ కాలనీ ప్రధాన రహదారిలో మరి కొన్ని స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించాలని సభ్యులు సూచించారు. కాలనీలో అంతర్గత రోడ్లను ఆక్రమిస్తూ నిర్మాణాలు చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని కార్యవర్గం తీర్మానించింది. కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని పలువురు సూచనలు చేశారు. కాలనీలో 8 సంవత్సరాల క్రితం వేసిన భూగర్భ డ్రైనేజీ లైన్లు పూర్తిగా నిరుపయోగంగా మారాయని, వాటి స్థానంలో నూతన డ్రైనేజీ లైన్లను వేయించడానికి చర్యలు చేపట్టాలని పలువురు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ఫౌండర్ ప్రెసిడెంట్ ఆస్కాని మారుతి సాగర్, కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎం. లాలయ్య, నాగేంద్ర చారి, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కె. వెంకట్, కోశాధికారి లింగస్వామి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావుకు ఘనంగా సన్మానం

**కుత్బుల్లాపూర్, జూలై 02, (తెలంగాణ దిశ) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన రామచంద్ర రావును బుధవారం వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, రాష్ట్ర ఓబిసి ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, ప్రసాద్ రాజు, కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు గండిరాజు యాదవ్, జగన్ ముదిరాజ్ బస్తీ అధ్యక్షులు జగన్ తదితరులు పాల్గొన్నారు.





బిజెపి తెలంగాణ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రాంచందర్ రావును బుధవారం బిజెపి నిజాంపేట్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

(హైదరాబాద్, తెలంగాణ దిశ)

# సంపాదకీయం

## సోషల్ మీడియాతో యుద్ధం

సోషల్‌మీడియా చెడ్డదేం కాదు.. అలాగని మంచిది కూడా కాదు. వివాదాలు ముదిరి విద్వేషం పెరిగి ఆలోచనలను తొక్కేసి లక్ష్యాలను వెనక్కి నెట్టేసి అన్నట్లుగా సోషల్‌మీడియా తీరు ఇప్పుడు కనిపిస్తుంది. చాలా మంది ఎప్పుడూ ఎవరో ఒకరి మీద విద్వేషంతో ఊగిపోతున్నారు. ముఖ్యంగా సినిమా హీరోల అభిమానుల విషయంలో మరీ ఎక్కువైంది. తమ హీరో సినిమా రిలీజైతే ఒకలా వేరొక హీరో సినిమా రిలీజైతే మరొకలా రెచ్చిపోతున్నారు. ఓ దరిద్రపు ట్రెండ్ స్టార్ట్ చేశారు. ఎలాగైనా వేరే హీరోల సినిమాలు ఫ్లాఫ్ చేయాలని కంకణం కట్టుకుని తిరుగుతున్నారు. ట్రోలింగ్ చేయడానికి, ఎదుటి వారిని కించపరచడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. గుంటూరు కారం నుంచి ఇప్పుడు గేమ్‌ఛేంజర్ వరకు అదే జరిగింది. సినిమాని తొక్కేయాలని కొందరు యాంటీ ఫ్యాన్స్ రచ్చ చేశారు. నెగిటివ్ రివ్యూలు ప్రచారం చేశారు. వీడియో లింక్‌లు ఇచ్చేశారు. నార్త్, ఓవర్సీస్‌లో థియేటర్లు ఖాళీగా ఉన్నాయంటూ ట్రోలింగ్ చేశారు.గేమ్ ఛేంజర్ ఫస్ట్ డే కలెక్షన్ల పోస్టర్ మీద జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. దీంతో మళ్లీ గేమ్ ఛేంజర్ కలెక్షన్ పోస్టర్లను మూవీ యూనిట్ రిలీజ్ చేయలేదు. ఎవరు చేస్తున్నారో, ఎలా చేస్తున్నారో కానీ గేమ్‌ఛేంజర్ మొదటి నుంచి టార్గెట్‌గానే కనిపించింది. ట్రైలర్ రిలీజ్ చేసినప్పుడే ఓ తప్పుడు వీడియోను వైరల్ చేశారు. థియేటర్‌లో హీరో ట్రైలర్ ఈవెంట్ కు అక్కడ జనాలు లేరని, మూలన కూర్చుని బాధపడుతున్నట్టుగా వీడియో ఒకటి షేర్ చేసి ట్రోలింగ్ చేశారు. నిజమా అబద్ధమా అని తెలుసుకోకుండా, చూసుకోకుండా వైరల్ చేసేశారు. ఇలాంటి నెగిటివ్ ట్రోలింగ్ మధ్య ఆ మూవీ వచ్చింది. రిలీజ్ తర్వాత కూడా అదే నెగిటివ్ ట్రెండ్ కంటిన్యూ అయింది.పరిణామాలపై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడిన మాటలు ఇప్పుడు ప్రతీ ఒక్కరిని కదలిస్తున్నాయ్. ట్రోలింగ్ సినిమాను చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. నెగిటివ్ ట్రోల్స్ వల్ల తెలుగు సినిమా ఇండస్ట్రీ పరువు పోతుందని దయచేసి ఇది మానుకోవాలని సూచించాడు. తెలుగు సినిమా ట్రోలింగ్ చూస్తుంటే భయంగా ఉందని అదే సమయంలో సిగ్గుగా ఉందని తమన్ ఆవేదన వ్యక్తం చేయగా అతని మాటలు తనను కదిలించాయని చిరంజీవి ట్వీట్ చేశారు. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామాజిక సమస్య ఏదైనా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం అవతలి వ్యక్తుల మీద ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలని సూచించారు. మాటలు ఫ్రీనే అని ఐతే అవి ప్రేరేపించగలవని, ఆ మాటలే నాశనం చేయగలవని ఇందులో మీారు ఏమి చేయాలనుకుంటున్నారో ఎంచుకోండి అంటూ రాసుకొచ్చారు. దీంతో ఇప్పుడు ట్రోలింగ్ వ్యవహారం మళ్లీ తెరమీదకు వచ్చింది.సోషల్‌మీడియా వాడకం పెరిగిపోయాక దిక్కుమాలిన దరిద్రాలన్నీ మొదలయ్యాయ్. ఏ హీరో సినిమా అయినా అందరి ఫ్యాన్స్ కలిసి ఎంజాయ్ చేసే వాళ్లు ఒకప్పుడు. అలాంటిది ఇప్పుడు తమ హీరోనే గొప్ప అని అర్థం లేని యుద్ధానికి దిగుతున్నారు. అక్కడితో ఆగుతున్నారా అంటే ఓవరాల్‌గా సినిమాను చంపేస్తున్నారు. ఇప్పుడు గేమ్ ఛేంజర్ అని మాత్రమే కాదు. గతంలో చాలా మంది హీరోల విషయంలో ఇదే జరిగింది. ఏం పాపం చేశా, ఎందుకిలా అంటూ కిరణ్ అబ్బవరంలాంటి వాళ్లు స్టేజీ మీదే ఎమోషనల్ అయ్యారు. మరికొందరు అయితే నెక్స్ట్ సినిమా ఒప్పుకునేందుకు కూడా ఆలోచిస్తున్నారు. హీరోల మనోధైర్యాన్ని ట్రోలింగ్ ఇంతలా దెబ్బతీస్తోంది. ఆ హీరో అంటూ వాడు ఈ హీరో అంటూ వీడు ఎవడికి వాడు హీరో పేరు చెప్పుకొని విలన్‌గా మారుతున్నాడు. సినిమా ప్రాణం తీస్తున్నారు. దీంతో ఈ ఫ్యాన్ వార్ నిర్మాతలకు ప్రాణసంకటంగా మారుతున్న పరిస్థితి. తమ అభిమాన హీరో కోసం ఫ్యాన్స్ మిగిలిన హీరోలపై విషం చిమ్ముతూ చేస్తున్న ప్రచారంతో కొన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడుతున్న పరిస్థితి. అసలే ఓటీటీ కాలం ప్రేక్షకుడిని థియేటర్‌కు తీసుకురావడమే గగనం అయింది. అలాంటిది ఈ నెగిటివ్ ట్రోలింగ్ థియేటర్‌కు వెళ్లాలన్న కోరికలను కూడా చంపేస్తోంది. ఇండస్ట్రీ మీద ఎఫెక్ట్ చూపిస్తోంది.ఒకసారి ఒక హీరో సినిమాపై మరో హీరో అభిమానులు నెగిటివిటీ ప్రచారం చేస్తే ఆ హీరో వంతు వచ్చినప్పుడు తాము అదే చేస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. సినిమా అలా రిలీజ్ అవగానే ఇలా నెగిటివ్ ట్రోలింగ్ స్టార్ట్ చేస్తున్నారు. వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. నెగిటివ్ రివ్యూలు ఇస్తున్నారు. ఇలా ఫ్యాన్ వార్‌తో టాలీవుడ్‌లో నాన్సెన్స్ ఎక్కువైపోయింది. తెలుగు సినిమా గురించి ప్రపంచం మాట్లాడుకుంటున్న సమయంలో మన పరువు మనమే తీసుకున్నట్లు అవుతోంది. తమన్ చెప్పింది అదే. అర్థం చేసుకోండని చిరు సూచించింది కూడా అదే. గేమ్ ఛేంజర్ మూవీ విషయంలోనే కాదు గతంలో చాలాసార్లు ఇలానే జరిగింది. ఈ టార్చర్ తట్టుకోలేక కొందరు దర్శకులు, హీరోలు పోలీస్‌స్టేషన్ మెట్లు కూడా ఎక్కారు. థియేటర్‌కు ప్రేక్షకుడిని తీసుకురావడమే ఇబ్బందిగా మారుతున్న సమయంలో ఇండస్ట్రీని ఈ ట్రోలింగ్ మరింత దెబ్బతీస్తోంది. ఫ్యాన్ వార్ అనేది ఓవరాల్‌గా ఇండస్ట్రీకే సవాల్‌గా మారింది. పరిస్థితి ఇలానే కొనసాగితే సినిమా ఇండస్ట్రీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌ను అభిమానం పేరుతో కొందరు అడ్డగోలుగా వాడేస్తున్నారు. తమ హీరోను హైలైట్ చేస్తూ ఇంకో హీరోను టార్గెట్ చేస్తున్నారు. ఫ్యాన్ వార్‌కు తెరతీస్తున్నారు. ఒకరకంగా కోలీవుడ్ కల్చర్‌ను టాలీవుడ్‌లోనూ తీసుకువస్తున్నారు. ఇది నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. తమన్ ఆవేదన కూడా అదే. ఇకపై సినిమా అవకాశాలు వస్తాయో రావో కూడా అర్థం కావడం లేదు అన్నాడంటే ట్రోలింగ్ మధ్య ఇండస్ట్రీ ఎంతలా నలిగిపోతుందో అర్థం చేసుకోవచ్చుఓ స్టార్ హీరో సినిమాకు ఎంత పాటిజివిటీ కనిపిస్తుందో అంతే స్థాయిలో నెగెటివిటీ వస్తుంది. ఒక్కసారిగా యాంటీ ఫ్యాన్స్ అంతా కలిసి మూవీని ట్రోలింగ్ స్టార్ చేస్తే ఎలా ఉంటుంది అనడానికి గేమ్ ఛేంజర్ బెస్ట్ ఎగ్జాంపుల్. మొదటిరోజే ఊఆ ప్రింట్‌తో సినిమాను లీక్ చేసి పడేశారు. థియేటర్‌లోనే ట్రోలింగ్ వీడియోలు, రీల్ వీడియోలు చేస్తున్నారు. పని గట్టుకుని మరీ పాతాళంలోకి తొక్కేయాలని చూస్తున్నట్లు కనిపించింది. ఇప్పుడు గేమ్‌ఛేంజర్ మాత్రమే కాదు గతంలో చాలామంది హీరోలు ఈ ట్రోలింగ్ బారిన పడ్డారు. దేవర మూవీ మీద కూడా నెగిటివ్ ట్రెండ్ చేసారు. మహేష్ బాబు గుంటూరు కారం కూడా ట్రోలింగ్ బాధిత సినిమానే. కానీ చివరకు బాక్సాఫీస్ దగ్గర పర్వాలేదనిపించుకుంది. విజయ్ దేవరకొండ ఫ్యామిలీస్టార్ అయితే ట్రోలింగ్‌లో కొట్టుకుపోయింది.ప్రస్తుతం బాక్సాఫీస్ రెస్పాన్స్ కంటే సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్‌తోనే సినిమా రిజల్ట్స్ డిసైడ్ అవుతున్నాయ్. ఒక సినిమా రిలీజ్ చేస్తున్నారంటే ప్రమోషన్స్ ఎలా ఉండాలని ప్లాన్ చేసుకునే వాళ్లు ఇప్పటివరకు. ఇప్పుడు సీన్ మారిపోయింది. నెగిటివ్ ట్రెండ్‌ను ఎలా కంట్రోల్ చేయాలి, ట్రోలింగ్ ఎలా ఆపాలన్నది నిర్మాతలకు తలపోటుగా మారింది. ఇప్పుడున్న సోషల్ మీడియా కాలంలో నెగెటివిటీని దాటుకొని సినిమా నిలబడటం అంటే మామూలు విషయం కాదు.

# భవాని నగర్ లో స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పనులకు శంకుస్థాపన..





ఏఎస్ రావునగర్ జూలై 02, (తెలంగాణ దిశ) :ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమాన్ వద్ద రూ: 90 లక్షల నిధులతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్ రెడ్డి, డిఈ బాలకృష్ణన్, ఏఈ కీర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, కాలనీ అధ్యక్షులు వల్లభనేని శేఖర్ ఉపాధ్యక్షులు పెద్ద శ్రీనివాస్, చిరంజీవి, కార్యదర్శి శ్రీరాములు, సంయుక్త కార్యదర్శి ఓబుల్ రెడ్డి, సదాలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి శ్రీనివాసు, మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటరాజు, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న కాంగ్రెస్ గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలి

## మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజారెడ్డి



**చర్లపల్లి, జూలై 02, (తెలంగాణ దిశ) :**జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 4వ తేదీన ఎల్ బి స్టేడియంలో నిర్వహిస్తున్న గ్రామస్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజారెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమ్మేళనానికి ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలో ఖార్గే ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గిస్తారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నారని ఆమె తెలిపారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.

# వేదాంత సాఫ్ట్‌వేర్ కంపెనీకి “సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ 2025 ఎక్సలెన్సీ ఐకానిక్ అవార్డు”







**డెహ్రాడూన్, జూలై 02, (తెలంగాణ దిశ) :**వేదాంత సాఫ్ట్‌వేర్ కంపెనీకి “సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ 2025 ఎక్సలెన్సీ ఐకానిక్ అవార్డు” లభించింది. జూన్ 28 న డెహ్రాడూన్‌లో జరిగిన ఎక్సలెన్సీ ఐకానిక్ అవార్డ్స్ 2025 లో వేదాంత సాఫ్ట్‌వేర్ “సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆఫ్ ది ఇయర్” గా ఎంపికైంది. ఈ గుర్తింపు న్యూస్ మీడియాను శక్తివంతం చేసే మా ప్రయాణంలో అత్యాధునిక డిజిటల్ పరిష్కారాలతో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని వేదాంత సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు అంకుర్ గుప్తా అన్నారు. డిజిటల్ జర్నలిజంలో ఆవిష్కరణను గుర్తించడం ది ఎక్సలెన్సీ ఐకానిక్ అవార్డులు, త్రీ ఫింగర్స్ ఎంటర్టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ లిమిటెడ్ ఈ అవార్డు ప్రదానం చేసింది. బాలీవుడ్ నటి ఇషా డియోల్, కేంద్ర క్యాబినెట్ మంత్రి సుబోద్, ఎంపి పుటం చంద్ వంటి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. డిజిటల్ మీడియా రంగంలో విస్తృత వినియోగదారులను కలిగి ఉండడంలో వేదాంత సాఫ్ట్ వేర్ ప్రత్యేకత కలిగి ఉందన్నారు. ఇందులో భాగంగా న్యూస్‌పోర్టల్ వెబ్‌సైట్లు, ఎపాపర్ వెబ్‌సైట్లతో పాటు దేశవ్యాప్తంగా 500కు పైగా వార్త సంస్థలు తమ సేవలను విశ్వసిస్తున్నాయని అన్నారు. చిన్న స్థానిక ప్రచురణ కర్తల నుండి ప్రసిద్ధ ప్రాంతీయ మీడియా గృహాల వరకు మా ప్లాట్ ఫారమ్‌లు జర్నలిస్టులు, సంపాదకులు కంటెంట్‌పై దృష్టి పెట్టడం కోసం సాంకేతికతతో సులభతరం చేస్తాయన్నారు. ఈ అవార్డు తమ వినియోగదారుల మన్ననలతో పాటు తమ సిబ్బంది కృషికి నిదర్శనం అన్నారు. దేశం రోజురోజుకు పెరుగుతున్న డిజిటల్ మీడియా పర్యావరణ వ్యవస్థలో భాగం కావడం మాకు గర్వంగా ఉందన్నారు. ఆన్‌లైన్ జర్నలిజం యొక్క భవిష్యత్తును నిర్మించడానికి భవిష్యత్తులో మరింత మెరుగైన కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తును మరింత మెరుగైన విధంగా కృషి చేస్తామన్నారు. ఇందుకు తమకు సహకరించిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ప్రతిష్టమైన వేగంతో డిజిటల్ వ్యవస్థను రూపొందిస్తామని స్పష్టం చేశారు.

# సొంత క్యాడర్ నుంచి చికాకులు..?

**విజయవాడ,తెలంగాణ దిశ:**తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఆర్నెల్లుగా ప్రధాన ప్రతిపక్షం వైసీపీ నుంచి పెద్దగా చికాకులు ఎదురు కాలేదు. ఒకటి రెండు సందర్భాలు వచ్చినా వాటిని సులువుగానే టీడీపీ అధినేత అధిగమించగలిగారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధ్యక్షుడు ప్రభుత్వం మీద దూకుడుగా వెళ్లాలని ప్రయత్నించినా ఆ పార్టీ క్యాడర్ పెద్దగా స్పందించలేదు. అధికార పార్టీతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చాలా మంది అజ్ఞాతంలోకి జారుకున్నారు.వైసీపీ నుంచి సోషల్ మీడియాలో తప్ప బయట పెద్దగా ప్రతిఘటన లేకపోవడం, ఆ తర్వాత సోషల్ మీడియా దుష్ప్రచారాలను కట్టడి చేయడానికి పెద్ద ఎత్తున పోలీస్ కేసులు నమోదు కావడంతో ప్రత్యర్థుల నుంచి ఆ దూకుడు కూడా తగ్గిపోయింది. ఈ క్రమంలో హుషారుగా ఉండాల్సిన టీడీపీ అధినేతకు సొంత క్యాడర్ నుంచి చికాకులు ఎక్కువయ్యాయి. సోషల్ మీడియాలో ప్రత్యర్థుల కంటే సొంత పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు, ప్రతిపక్షంలో ఉండగా టీడీపీని భుజాన మోసిన కార్యకర్తలు సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నారు. టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల్లో చాలామంది తాము అధికారంలో ఉన్నామనే సంగతి మరిచి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాలు, సంకీర్ణ ధర్మంలో భాగంగా తీసుకున్న విధానపరమైన అంశాలను కూడా తప్పు పడుతున్నారు. ఐదేళ్ల పాటు టీడీపీ నినాదాల్ని, వాదనల్ని సమర్థవంతంగా వినిపించిన క్యాడర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాక ముందే అసంతృప్తి గళాలను వినిపిస్తున్నారు. కొద్ది మంది వైసీపీని నిందించే క్రమంలో టీడీపీనే తప్పు పడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సంగతి మరిచి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.కొద్ది నెలలుగా టీడీపీ క్యాడర్‌లో ఈ తరహా అసంతృప్తి పెరిగిపోతోంది. పార్టీ అధి నాయకత్వం తమను నిర్లక్ష్యం చేస్తోందనే భావన కార్యకర్తలు, దిగువ శ్రేణి నాయకుల్లో ఉంది. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన వారు బదులు తీర్చుకోవాలని తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో అలాంటి చర్యలు వద్దని ముఖ్యమంత్రి పదేపదే వారించడం వారికి రుచించడం లేదు. వైసీపీ పంథాలో సాగితే తే?డా ఏముంటుందని, రాష్ట్ర ప్రయోజనాలు అభివృద్ధిపై దృష్టి సారించాలని నచ్చచెప్పే ప్రయత్నాలు వారికి రుచించడం లేదు.ఇక టీడీపీ అనుకూల మీడియాలో సైతం ప్రభుత్వాన్ని ఇరుకున పడేసే కథనాలతో చంద్రబాబు సతమతం అవుతున్నారు. తమ వారనుకునే వారి నుంచి ఎదురవుతున్న విమర్శలు, కథనాలతో చంద్రబాబు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# కమలంపై గులాబీ సాఫ్ట్ కార్నర్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** బీజేపీతో వైరం పెంచుకోవద్దని బీఆర్ఎస్ భావిస్తున్నదా? అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. అధికారంలో ఉన్నంతకాలం బీజేపీని తూర్పారబట్టిన గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవకపోవడంతో సైలెంట్ అయిపోయారు.ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితపై ఈడీ (ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) కేసు నమోదు చేసినప్పుడు రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక ఆడపిల్లపై బీజేపీ కేసు పెట్టించింది, బెదిరింపులకు భయపడేది లేదు, చిల్లర రాజకీయాలతో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు అంటూ కేసీఆర్, కేటీఆర్ అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కవిత సైతం బీజేపీ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, అదే ఈడీ ఇప్పుడు కేటీఆర్‌పైన ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ (ఈసీఐఆర్) నమోదు చేసి విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసు జారీ చేస్తే ఒక్క మాట కూడా అనలేదు. ఇదే ఇప్పుడు గులాబీ లీడర్లలో చర్చకు దారితీసిందిఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని కేటీఆర్ తరచూ మీడియా సమావేశాల్లో, చిట్‌చాట్‌లలో విమర్శిస్తున్నారు. కానీ, ఈడీ కేసు పెట్టిన విషయంలో, నోటీస్ ఇచ్చిన అంశంలో మాత్రం బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు. కేటీఆర్ మాత్రమే కాకుండా హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీపై ఈ విషయంలో కామెంట్ చేయలేదు. భవిష్యత్తులో మరిన్ని ఈడీ కేసులు వస్తాయేమో, బీజేపీని ఇప్పుడు విమర్శిస్తే ఇబ్బందులుంటాయేమో అన్న భయంలో, ఆ పార్టీకి దగ్గర కావాలన్న ఉద్దేశంతో ఇప్పుడు విమర్శలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారేమో అని గుసగుసలు వినిపిస్తున్నాయి.జనగణనలో కులగణన చేయాలని బీజేపీని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఒత్తిడి పెంచుతున్నా బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీని కనీసంగా కూడా ప్రస్తావించడం లేదు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ తీరును తప్పుపట్టిన బీఆర్ఎస్, ఇప్పుడు ఫార్ములా ఈ రేస్ విషయంలో భిన్న వైఖరి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్‌ను ఈడీ చర్యల నుంచి కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే బీజేపీకి ఆగ్రహం కలిగించకుండా ఆచితూచి వ్యవహరిస్తున్నదనే అభిప్రా యాలు గులాబీ లీడర్లలో నెలకొన్నాయి.ఒకే పార్టీలో ఈడీ పట్ల వేర్వేరు సందర్భాల్లో రెండు రకాల పరిణామాలు చోటుచేసుకోవడం పలువురిని ఆచలోనలో పడేసింది. ఎలాగైనా కేటీఆర్‌ను ఈడీ కేసు నుంచి సేవ్ చేసుకోడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నదనే మాటలు వ్యక్తమవుతున్నాయి.

# నేలవిడిచి సాము చేస్తున్న పాలకులు..!

నేల విడిచి సాము చేయడం..ఓట్ల కోసం పథకాలను చేపట్టడం..పాత పథకాలను కొనసాగించడం తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచన కానీ, ప్రణాళిక కానీ తెలుగు రాష్ట్రాలను ఏలుతున్న పాలకుల్లో కనపించడం లేదు. ఎంతసేపు కొత్త పథకాలు ప్రకటించడం, నిధులు లేక చతికిలపడడం చూస్తున్నాం. డబ్బుల దుబారాను అరికట్టలేక పోతున్నారు. దుబారా పథకాలను తగ్గించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు ఎవరికి ఎవరూ తీసిపోవడం లేదు. గతంలో పాలించిన జగన్, కెసిఆర్‌లు కూడా అదే చేసారు. ఉట్టికెగరలేని వాడు ఆకాశానికి ఎగిరినట్లు అన్న చందంగా వీరి పాలన ఉంటోంది. గ్రామాల్లో మంచినీటి సదుపాయం, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సౌకర్యం, రోడ్లు వేయడం, స్కూళ్లు, ఆస్పత్రులను పటిష్టం చేయడం వంటి ప్రాథమిక అవసరాలను పక్కాగా చేయడంలో పాలకులు విఫలం అవుతూ వస్తున్నారు. కోతుల బెడద విపరీతంగా ఉన్నా అటవీశాఖ చేష్టలు ఉడిగి చూస్తోంది. ఆదాయ వనరులను లెక్కవేయకుండా, అదేపనిగా అప్పులు చేస్తూ వడ్డీలు కడుతూ, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఉచితబస్సు,పెన్షన్లు అభివృద్ధి సూచికలు కాదని గుర్తించాలి. ప్రజలకు తాయిలాలు వేయడమెలా అన్న దారిలోంచి పక్కకు రావాలి. ప్రజలు కూడా ఉచితాల వలలో పడి దరిద్రాలను కొనితెచ్చుకుంటున్నారు. గతంలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, కుటుంబ పాలన చేసిన కెసిఆర్ కూడా నీతులు వల్లిస్తున్నారు. ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో అయితే బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదని జగన్ వాపోయారు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారని తన అసమర్థతను అలా చాటుకున్నారు. ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారని 2019లో ఓటమి అనంతరం చంద్రబాబు కూడా వ్యాఖ్యానించారు. తాము బాగు చేశామని అనుకోవడం కన్నా..ప్రజలు అనుకుంటున్నారా లేదా అన్నది ఆలోచచించడం లేదు. గ్రామాల్లో పచ్చదనం కరువయ్యింది. పశువులకు గ్రాసం దొరకడం లేదు. ఎండాకాలానికి ముందే మంచినీటి ఎద్దడి ఏర్పడింది. గ్రామాల్లో కోతుల బాధ విపరీతంగా ఉంది. వీటి గురించి ఆలోచచించడం లేదు. డిలిమిటేషన్ సీట్లు, హిందీ వద్దనడం వంటి వాటిపట్ల కొందరు చేసే ఆందోళనకు మద్దతు పలకడం అలవాటు చేసుకున్నారు. ఎన్ని సీట్లు పెరిగినా ప్రజలకు ఒరిగేదేముంది. పార్లమెంట్ సీట్లు పెరిగితే మరింత ఖాజానా భారం తప్ప ప్రజలకు వచ్చే లాభం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయ లేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకలు చేస్తున్న వ్యాఖ్యలు వారి అహంకారానికి నిదర్శనంగా చూడాలి. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజలను దూరం పెడుతున్నారు. ప్రజలు నేరుగా వచ్చి సమస్యలు చెప్పుకునే అవకాశం ఇవ్వడం లేదు. ప్రజావాణితో తెలంగాణలో అర్జీలు స్వీకరించడం ఓ ఫ్యాషన్‌గా మారింది. ప్రజల సమస్యలు పరిష్కారం అయినట్లు దాఖలాలు లేవు. ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయడం లేదు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు తెలుసుకోలేక పోతున్నారు. పాలన అంటే పందేరాలు, పెన్షన్లు, రేషన్ కార్డులే అనుకుంటున్నారు. వీటికోసం వేలకోట్లు తగలేసి అప్పులు చేస్తున్నారు. దీంతో అభివృద్ధి అన్నది కానరావడం లేదు. తమ హంగూ,ఆర్భాటాలు, రక్షణ, జీతాలు, పెన్షన్లకు వేలకోట్లు తగలేస్తున్నారు. ప్రజల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. బిజెపి కూడా పాలనలో మార్పు చూపించలేకపోతున్నది. జిఎస్టీ వసూళ్లు ప్రజల నడ్డి విరుస్తున్నా పట్టించుకోవడం లేదు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వ్లలెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో చంద్రబాబుకే తెలియాలి. ప్రభుత్వ ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి సంతోషంగా ఉండేందుకు ప్రతి ఆదివారం అమలు జరిగేలా ఒక కార్యక్రమం రూపొందిస్తామని చంద్రబాబు తాజాగా ప్రకటించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఇప్పుడు ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. కొంతమంది మినహా మెజారిటీ ప్రభుత్వ ఉద్యోగులపై పని భారం కూడా అధికంగా ఉండటం లేదు. చంద్రబాబు పాలనలో నిరంతర సమీక్షల వల్లనే ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అధిక ఒత్తిడికి గురవుతారన్న విషయం తెలుసుకోవడం లేదు. ఇకపోతే సమీక్ష చేసిన అంశం అమలువుతుందా అన్న పరిశీలన లేదు. క్షేత్రస్తాయికి దానిని తీసుకుని అమలు చేశారా అంటే అదీ లేదు. ప్రభుత్వాలు సరైన ప్రాధాన్యాలను నిర్దేశిరచుకొని సత్వర నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగులపై ఒత్తిడి ఉండదు. గ్రామస్థాయి ప్రణాళికలు ఇందుకు ముఖ్యం. ఏ గ్రామంలో ఏమి అవసరం అన్నది ముఖం. కులగణనలు కాదు. దాంతో చిచ్చులు రేగుతాయే తప్ప మరోటి కాదు. రాజీవ్ పేరుతో మరో పథకం తెస్తామని భట్టి ప్రకటించారు.

# మొటిమలు కారణాలు



అందాన్ని తగ్గించడంలో మొటిమలు ముందుంటాయి. ఇవి రావడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే, పడుకునే ముందు చేసే కొన్ని పొరపాట్లు.. ముఖంపై మొటిమలను పెంచుతాయి. అవేంటో తెలుసుకొని జాగ్రత్తపడితే.. మొటిమలు రాకుండా ఉంటాయి. దిండు కవర్లను మార్చకపోవడం, శుభ్రం చేయకుండా ఎక్కువ రోజులు వాడటం వల్ల మొటిమలు పెరుగుతాయి. చర్మం నుంచి వచ్చే చెమట, బ్యాక్టీరియా, వివిధ రకాల నూనెలు, మృతకణాలు అన్నీ.. దిండ్లపైనే తిష్ఠవేస్తాయి. వాటిని రోజుల తరబడి మార్చకుండా, శుభ్రం చేయకుండా వాడటం వల్ల.. అవన్నీ చర్మ రంధ్రాల్లోకి చేరుతాయి. ఫలితంగా రంధ్రాలు మూసుకుపోయి మొటిమలకు దారితీస్తాయి.

తలకు నూనె పెట్టుకొని రాత్రంతా పడుకుంటే.. జుట్టుకు మేలు కలుగుతుంది. కానీ, ముఖానికి చేటు తెస్తుంది. కుదుళ్లలోని జిడ్డుదనం.. ముఖ చర్మంపై సీబమ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా మొటిమలు వచ్చే అవకాశం ఉంటుంది. మేకప్ తొలగించకుండా పడుకున్నా మొటిమలు వస్తాయి.

రాత్రంతా మేకప్‌తోనే పడుకుంటే.. అందులోని అవశేషాలు చర్మ రంధ్రాలను మూసేస్తాయి. ఫలితంగా, మొటిమలు ఎక్కువ అవుతాయి. బెడ్రూమ్‌లో ఉండే వాతావరణం కూడా ముఖ సౌందర్యంపై ప్రభావం చూపుతుంది. మరీ వేడిగా, మరీ చల్లగా ఉన్నా.. గదిలో జిడ్డుదనం పెరుగుతుంది. ఇది ముఖంపై మొటిమలకు దారితీస్తుంది.

# ఇడ్లీ, దోశ, పూరీలకు బదులుగా రోజూ వీటిని తినండి..



అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. బరువు సులభంగా పెరుగుతారు. కానీ పెరిగిన బరువును తగ్గించడమే చాలా కష్టం. ఇందుకు గాను చాలా మంది అనేక రకాల పద్ధతులను పాటిస్తుంటారు.

వ్యాయామం చేయడం, సరైన డైట్‌ను పాటించడం, యోగా వంటివి చేస్తుంటారు. అయితే బరువు తగ్గేందుకు డైట్ ముఖ్య పాత్ర పోషిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డైట్‌ను కంట్రోల్ చేయడం, సమతుల ఆహారాన్ని తింటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వారు అంటున్నారు. ముఖ్యంగా ఉదయం తీసుకునే ఆహారంలో ప్రోటీన్లు ఉండాలని, ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు అధిక బరువు తగ్గేలా చేస్తాయని అంటున్నారు. ఉదయం తీసుకునే ఆహారం చాలా బలవర్ధకమైంది అయి ఉండాలని వారు సూచిస్తున్నారు. **ఉలవలు..:** ఉలవలను ఆహారంలో భాగం చేసుకుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఉలవతో చేసే వడలను ఉదయం ఆహారంలో తినవచ్చు. ఉలవలు, శనగ పిండి లేదా శనగ పప్పు, కూరగాయలు, మసాలాలతో వడలను తయారు చేసి తింటే మేలు జరుగుతుంది. ఇవి ప్రోటీన్లను అందిస్తాయి. బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. అలాగే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో మూంగ్ దాల్ చిల్లాను కూడా తినవచ్చు. పెసలతో తయారు చేసే ఈ వంటకంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. పెసలను నానబెట్టి దీన్ని తయారు చేయాల్సి ఉంటుంది. ఇందులోనే మిరియాల పొడి, కూరగాయలు కలిపి చేసుకోవచ్చు. ఈ వంటకాన్ని తినడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. **మొలకల సలాడ్..:** మొలకలతో సలాడ్ తయారు చేసి కూడా ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినవచ్చు. పెసలు, శనగలు తదితర మొలకలను సలాడ్ లా తయారు చేసి ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో తినవచ్చు. ఇది ఆరోగ్యాన్ని అందించడమే కాదు.. శక్తిని ఇస్తుంది. పోషకాలను అందజేస్తుంది. బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. శనగపిండితో చిల్లా అనే వంటకాన్ని తయారు చేసి కూడా ఉదయం అల్పాహారంలో భాగంగా తినవచ్చు. ఇందులో గ్లూటెన్ ఉండదు. కనుక సులభంగా జీర్ణమవుతుంది. ఎవరైనా సరే సులభంగా తినవచ్చు. శనగ పిండి, ఉప్పు, మిరియాల పొడి, కూరగాయలతో దీన్ని తయారు చేసి తింటే ఆరోగ్యంగా ఉంటారు. శక్తి లభిస్తుంది. అధిక బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**పనీర్..:** పాలతో తయారు చేసే పనీర్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. పనీర్‌తో ఉదయం వంటకాలను చేసి కూడా తినవచ్చు. దీంతో ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. పనీర్‌తో ఉదయం పనీర్ భుర్జిని తయారు చేసి తినవచ్చు. ఉల్లిపాయలు, టమాటా, శనగపిండితో దీన్ని తయారు చేయాల్సి ఉంటుంది. ఇది కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

అలాగే ఉదయం అల్పాహారంలో దాలియా ఉప్మాను కూడా తీసుకోవచ్చు. ఇది ఎంతో ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన ఆహారం. గోధుమ రవ్వతో దీన్ని తయారు చేస్తారు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ప్రోటీన్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. అధిక బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. ఇలా పలు రకాల ఆహారాలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా తింటే శరీరానికి శక్తి లభించి ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. దీంతోపాటు కండరాలు నిర్మాణం అవుతాయి. అలాగే అధిక బరువును కూడా తగ్గించుకోవచ్చు.

# కాళ్లా గజ్జా.. కడియాలమ్మా!





**పాపాయి కాలికి ముచ్చటగా కుదిరింది. అమ్మమ్మ కాలికి అందంగా అమరింది. మరి అమ్మాయి పాదానికో.. అబ్బ ఓల్డ్ ఫ్యాషన్.. కాదు కాదు, ఇప్పుడది బోల్డ్ ఫ్యాషన్. నిజమే, కాళ్లకు కడియాలు పెట్టడం పాత ట్రెండు అంటే మాత్రం అది అచ్చంగా పాత ముచ్చటే అవుతుంది. చీర కట్టినా, జీన్సు వేసినా విభిన్నంగా కనిపించేలా ఇప్పుడు అమ్మాయిలు రకరకాల కడియాలను కాలికి తొడిగేస్తున్నారు మరి!**


ఫ్యాషన్‌కి మ్యాజిక్ తెలుసు. ఆకాశంలో ఎగిరే ఆకుపచ్చ చిలుకను అమాంతంగా అందాల లాకెట్‌లో అమర్చేయగలదు. అంతెత్తు గుళ్లూ గోపురాలను చీర మీద చిన్నవిగా చూపించేయగలదు. కొత్త దాన్ని పాతగానే కాదు, పాత దాన్ని కొత్తగానూ చటుక్కున మార్చేయగలదు. అంతేకాదు, అందరితోనూ అబ్బో అనిపించనూ గలదు! అందుకే అందరూ ఫ్యాషన్ వెంటే పరిగెడుతుంటారు. ఎంత పాత అయితే అంత గొప్ప అన్నట్టుగా%౦% అమ్మమ్మ కంచిపట్టు చీరల్ని ట్రెండీ జాకెట్లకు ముడివేసి వారెవ్వా అనిపించిన ఆ ఫ్యాషనే, ఇప్పుడు తాతమ్మల కాలి కడియాలను నేటి ముద్దుగుమ్మల పాదాలకు అందంగా అలంకరిస్తున్నది. ఆ బొమ్మలకూ ఇవి తెగనచ్చడంతో కడియాలు.. 'కడా యాంక్లెట్స్', 'కడా పాయల్'గా మార్కెట్లో తెగ సందడి చేస్తున్నాయి.

ముచ్చటగా: భారతదేశంలో ముఖ్యంగా తెలుగు వారిలో ఇంకా చెప్పాలంటే తెలంగాణలో కడియాలతో పూర్వం నుంచీ అనుబంధం ఉంది. ఇక్కడి ఆడవాళ్లే కాదు, మగవాళ్లూ వాటిని ధరిస్తారు. రాగి,వెండి, ఇత్తడి, పంచలోహాల్లాంటి రకరకాల లోహాలతో వీటిని చేస్తారు. ధరించేవారిని బట్టి, లోహం, డిజైన్ మారుతుంటాయి. ఎక్కువమంది ఆడవాళ్లు బొటనవేలి లావున, నున్నగా గుండ్రంగా ఉండే కడియాలు ధరిస్తే, లంబాడా లాంటి కొన్ని తెగల్లోని వాళ్లు అలలాగా ఉండే డిజైన్‌తో కాస్త సన్నటి రకానివి పెట్టుకుంటారు. మగవాళ్లలోనూ కాస్త పల్చగా ఉండే వెడల్పాటి కడియాన్ని ధరించే సంప్రదాయం ఉంది. ఉద్దండులైన పండితులకు బంగారంతో చేసి తొడిగే గండ పెండేరమూ కడియమే.

అయితే, ఆడపిల్లలు ఈ కడియాలను ధరించడం అన్నది పాత పద్ధతి అయిపోయింది ఓ రెండు తరాలుగా. కానీ ఇప్పుడు రెట్రో ఫ్యాషన్ పుణ్యమా అని ఇవి మళ్లీ మిలామిలా మెరుస్తున్నాయి. అడ్జస్టబుల్‌గా ఉండే వీటిలో ఎన్నో నగిషీలు, మరెన్నో మోడళ్లూ దొరుకుతున్నాయి. మువ్వలు, పూసలు, క్రిస్టళ్లు, రాళ్లలాంటివి జోడించి వస్తున్నాయి. కొన్నిటిలో చిన్న లాకెట్‌నూ వేలాడదీ స్తున్నారు. ఏది ఎవరికి ట్రెండీగా అనిపిస్తే దాన్ని ఎంచుకోవచ్చు. చీరలనే కాదు, జీన్సు, ట్రౌజర్స్, చుడీదార్‌ల మీదకీ వీటిని పెట్టుకుంటున్నారు. మా నయా ఫ్యాషన్ ఇవేనయా అంటున్నారు!

## వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా?

# ఎలాంటి ఆహారం పెట్టాలి..?



పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు. నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే. సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది.

## ముఖంపై మొటిమలు, మచ్చలకు చెరుకు రసంతో చెక్ పెట్టండిలా..

పోషకాలు మెండుగా ఉండే చెరకు రసం తో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని పెద్దలు చెబుతుంటారు. కానీ చెరకు రసం కేవలం ఆరోగ్యానికే కాకుండా.. అందానికి కూడా తోడ్పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖంపై మొటిమలు, మచ్చలు ఉంటే చెరుకు రసంతో చెక్ పెట్టుకోవచ్చని స్పష్టం చేస్తున్నారు. మరి అదెలాగో ఇప్పుడు చూద్దాం..

చెరకు రసం ప్రయోజనాలు: చెరకు రసంలో కొద్దిగా ముల్తానీ మట్టిని కలిపి పేస్ట్‌లా చేసుకుని ముఖానికి పట్టిస్తే చర్మంపై ఉన్న నల్లమచ్చలు తొలగిపోతాయి. ఇంకా ఇందులో ఉండే సమ్మేళనాలు చర్మకణాలను పునరుత్తేజితం చేస్తాయి. చెరకు రసంలో కొద్దిగా తేనెను కలిపి ఈ మిశ్రమంతో పావుగంట పాటు చర్మానికి మర్దన చేయాలి. ఆ తర్వాత ఇరవై నిమిషాల పాటు ఉంచి కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేయడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. కాఫీ పొడికి కాస్త చెరకు రసాన్ని చేర్చి స్క్రబ్‌లా ఉపయోగిస్తే చర్మం కాంతులీనుతుంది. చెరకు రసం, నిమ్మరసం, యాపిల్ జ్యూస్, ద్రాక్ష రసం, కొబ్బరి పాలు వీటన్నింటినీ సమపాళ్లలో తీసుకొని బాగా కలపి చర్మానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల చర్మంపై ఉన్న మొటిమలు, మచ్చలు తొలగిపోయి మెరుపు వస్తుంది. చర్మాన్ని యవ్వనంగా, బిగుతుగా ఉంచడానికి మామూలు ఐస్‌క్యూబ్‌ల కన్నా చెరకు రసంతో తయారు చేసుకున్న ఐస్ క్యూబ్‌లను వాడితే రెట్టింపు ఫలితాలు ఉంటాయి. బొప్పాయి గుజ్జులో చెరకు రసాన్ని కలిపి పట్టించడం వల్ల కూడా చర్మం బిగుతుగా మారుతుంది. నాలుగు చెంచాల చెరకు రసంలో రెండు చెంచాల నెయ్యి చేర్చి చర్మానికి మర్దన చేస్తే ఎండ వల్ల కమిలిన చర్మం తిరిగి కొత్త నిగారింపును సంతరించుకుంటుంది. లీటరు నీటిలో గుప్పెడు పుదీనా ఆకులు, పావు లీటరు చెరకు రసం కలిపి, మరిగించి ఆవిరి పట్టుకుంటే చర్మం తేటగా తయారవుతుంది. ఇవే కాకుండా ఎలాంటి పదార్థాలను కలపకుండానే స్వచ్ఛమైన చెరకు రసాన్ని ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు చర్మానికి పట్టిస్తే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది. చర్మానికే కాకుండా జుట్టు రక్షణకు కూడా చెరకు రసం ఉపయోగపడు తుంది. చెరకు రసాన్ని కుదుళ్లకు పట్టించి గంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే పొడిబారిన జుట్టు తిరిగి పట్టులా మెరుస్తుంది.



# తెలంగాణ ముద్దుబిడ్డ.. కరీంనగర్ రైతుబిడ్డ..



తినే తిండిలో విషం లేనిది ఏదైనా ఉందాని వెతుక్కుంటూ పోతే.. రసాయనాలతో కల్తీ కానిదేదీ కనిపించలేదు. మంచి తిండే లేని చోట బిడ్డల్ని పెంచడం ద్రోహమే అనిపించింది అతనికి. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొలువుని, విలాసాల నగరాన్ని వదిలి సొంతూరుకు బయలెల్లాడు. వ్యవసాయం మొదలుపెట్టాడు. విఫలమయ్యాడు. నష్టపోయాడు. మళ్లీ మళ్లీ ప్రయత్నించి సఫలమయ్యాడు. నేలను, తిండిని విషతుల్యం చేస్తున్న రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా లాభసాటి సేంద్రియ పద్ధతులకు దారి వేశాడు. ఆ చాళ్లలో పెరిగిన పైరు రైతులకు లాభసాటి మార్గమైంది. శాస్త్రవేత్తలకు ఒక పాఠమైంది. ఆ రైతును ఫెలో ఫార్మర్ అవార్డ్ విజేతని చేసింది. ఈ అవార్డుకు ఎంపికైన ఆరుగురిలో దక్షిణ భారత దేశం నుంచి ఎంపికైన ఒకే ఒక్కడు మావురం మల్లికార్జున్ రెడ్డి. అతను రైతుబిడ్డే కాదు, తెలంగాణ ముద్దుబిడ్డ కూడా!

మాది వ్యవసాయ కుటుంబం. కరీంనగర్ జిల్లా పెద్దకుర్మపల్లి మా ఊరు. మాకు పదహారు ఎకరాల భూమి ఉంది. మా నాన్న మావురం లక్ష్మారెడ్డి ఆదర్శ రైతు. కొత్త పద్ధతుల్లో పత్తి సాగు చేసి అధిక దిగుబడి తీశారు. సేద్యం కోసం చాలా రకాల పనిముట్లను తయారుచేశారు. పొద్దుతిరుగుడు, మిరప, అరటి సాగులో అనేక ప్రయోగాలు చేశారు. రెండు కిలోల విత్తనాలతో శ్రీవరి సాగు చేసి ఎకరానికి 42 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. నాన్న శ్రమను ప్రభుత్వం గుర్తించింది. కరీంనగర్ కలెక్టర్ ఉత్తమ రైతు అవార్డు ప్రదానం చేశారు. పాలేర్లు, కూలీలు ఉండటం వల్ల చిన్నప్పుడు వ్యవసాయం చేయలేదు. చూశానంతే. వరంగల్లులో బీటెక్ చదివాను. దారి చూపమన్నోళ్లే దారి చూపారు ఉద్యోగం కోసం ఇరవై ఏళ్ల క్రితం హైదరాబాద్ చేరాను. తెలిసినవాళ్లు హాస్పిటల్ పని మీద హైదరాబాద్ వచ్చేవాళ్లు. ఎటు పోవాలో, ఎట్ల పోవాలో అర్థం కాక తోడు రమ్మనేవాళ్లు. చాలామందిని సిటీలోని పెద్ద హాస్పిటల్స్‌కి తీసుకుపోయాను. వచ్చేవాళ్లలో క్యాన్సర్, మరికొన్ని ప్రమాదకరమైన జబ్బులున్నవాళ్లే ఎక్కువ. ఆరుగురు క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించాను. రోగి సమస్యలు, డాక్టర్ సలహాలు వినడం వల్ల క్యాన్సర్ గురించి కొంచెం అవగాహన ఏర్పడింది. రసాయనాలతో కలుషితమైన ఆహారం తినడం వల్ల ఎక్కువమంది క్యాన్సర్ బారినపడుతున్నారని డాక్టర్లు చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావడం వల్ల నాకు ఇంకా తెలుసుకోవాలనే ఆసక్తితో ఇంటర్నెట్‌లో క్యాన్సర్ మూలాలేమిటో తెలుసుకోవడం మొదలుపెట్టాను. ఓసారి తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ ఒక నివేదిక ఇచ్చింది. ప్రపంచంలో తినే ఆహారంలో ఎంతెంత విషం ఉందని చేసిన ఓ అధ్యయనంలో మనిషి ఆహారంతోపాటు ఎంత విషం తింటున్నాడో పరిశీలించింది. ఒక భారతీయుడు రోజుకు సగటున 354 మిల్లీ గ్రాముల విషాన్ని తింటున్నాడని తేలింది. అదే అమెరికాలో ఒక వ్యక్తి సగటున రోజుకు 7 మిల్లీ గ్రాములు. కూరగాయలు, ఆహార పంటల సాగులో వాడే పెస్టిసైడ్స్ వల్ల ఇంత విషం మనం తినాల్సి వస్తోందని నాకు అర్థమైంది. 'సత్యమేవ జయతే' అనే టీవీ కార్యక్రమంలో 'మీరు రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారం విదేశాలకు అమ్ముతున్నారు. రసాయన పురుగు మందులను ఇక్కడి రైతులకు అమ్ముతున్నారు. ఇదేమి ద్వంద్వ నీతి' అని ఒక పెస్టిసైడ్స్ కంపెనీ అధిపతిని వ్యాఖ్యాత అమీర్ ఖాన్ ప్రశ్నించారు. 'డిమాండ్‌ని బట్టి బిజినెస్ చేస్తాం. రైతులు కావాలని అడుగుతున్నారు కాబట్టి పురుగు మందులు అమ్ముతున్నాం' అని ఆయన సమాధానం చెప్పారు. అప్పుడు మనం ఎంత తప్పుడు మార్గంలో వ్యవసాయం చేస్తున్నామో అర్థమైంది.

సత్యం తెలిపిన పాలేకర్: వైద్యానికి సహకరించిన ఆరుగురు క్యాన్సర్ బాధితుల్లో నలుగురు చనిపోయారు. అల్లోపతి డాక్టర్లు చనిపోతారని చెప్పిన ఇద్దరు ఆయుర్వేద వైద్యం వల్ల బతికారు. క్యాన్సర్ బారిన పడకుండా నలుగురికి మంచి విషయాలు చెబుదామని ఇంకా అధ్యయనం చేస్తూ పోయాను. సుభాష్ పాలేకర్ ప్రసంగాలు విన్నాను. తెగుళ్లు, కీటకాల నుంచి పంటలను కాపాడుకునేందుకు ఆయన రసాయనాలు లేని పద్ధతులు చెబుతున్నాడు. ఆచరిస్తున్నాడు. భూమిలో సారం లేక పంటమొక్కలు బలహీనం అవుతున్నాయి. అందుకే తెగుళ్లను తట్టుకోలేకపోతున్నాయని, భూమిని బలోపేతం చేయాలని ఆయన చెబుతున్నాడు. పాడి పంట జంటగా సాగాలనేది పాలేకర్ వాదన. తర్వాత వ్యవసాయ శాస్త్రవేత్తలను కలిశాను. పశువులు, పెంట లేకపోవడం వల్ల రైతులు రసాయన ఎరువులను ఉపయోగిస్తున్నారు. అధిక దిగుబడి వచ్చినా, ఆ తర్వాత భూసారం కోల్పోయి నష్టపోతున్నారని వాళ్లుచెప్పారు. పాలేకర్ చెప్పేది సత్యమని అర్థమైంది. గుండెలపై ఆడించిన అనురాగం: నా స్నేహితుడు రాజా రామ్ బస్వపత్రి బెంగళూరులో ఉద్యోగం చేసేవాడు. తన ఆరేళ్ల బిడ్డ క్యాన్సర్ బారినపడిందని చెప్పాడు. ఇద్దరం క్యాన్సర్ గురించి ప్రతి విషయాన్నీ తెలుసుకునేందుకు ఇంటర్నెట్‌లో వెదికాం. చివరికి తన బిడ్డకు క్యాన్సర్‌కి కారణం ఏమిటో తేల్చుకున్నాం. బెంగళూరులో వాళ్లు తింటున్న ఆహారాన్ని ల్యాబ్‌లలో టెస్ట్ చేయించాడు. నూనె, పాలు, కొబ్బరినీళ్లు కలుషితమని తేలింది. కొబ్బరిచెట్టుపై ఉండే కొమ్ము పురుగుని చంపడం కోసం మోనోక్రోటోపాస్‌ని చెట్టు వేర్ల దగ్గర పెడుతున్నారు. అయితే, కొబ్బరినీళ్లు పోసుకునే సమయంలో ఇలా చేయకూడదు. తెలిసినా లాభాల కోసం రైతులు ఇలా చేస్తున్నారు. ఆ కొబ్బరి నీళ్లలో చేరిన కెమికల్స్ వల్ల ఆ పాప క్యాన్సర్ బారిన పడిందని అర్థమైంది. ఎంత ప్రయత్నించినా ఆ బిడ్డను కాపాడుకోలేకపోయాం.


జీవామృతమే అమృతం: సమగ్ర వ్యవసాయ విధానం ఎంచుకుని పని మొదలుపెట్టాను. కొత్త ఒరవడిలో వ్యవసాయం చేయాలని ప్రయోగాలు చేశాను. పాడి, పంట పద్ధతిలో వ్యవసాయానికి పశుపోషణని అనుబంధం చేశాను. సేంద్రియ పద్ధతిలో నేల ఒక్కసారిగా మారదు. చీడ పీడల్ని పైరు తట్టుకోలేకపోయింది. కాబట్టి దిగుబడి అనుకున్నంత రాలేదు. నేల గుల్లబారుతుందని డ్రిప్ ఇరిగేషన్ ఎంచుకున్నాను. నేలలోకి పేడ పురుగు వచ్చింది. ఎలుకలు చేరాయి. జీవాల (ఆవులు, మేకలు, కోళ్లు) పెంపకంలో నష్టం రాలేదు. పాడి బాగానే ఉన్నా పంట దిగుబడి అంచనాలు తప్పాయి. ఆ దెబ్బకు బాగా నష్టపోయాను. బాధపడలేదు. ఎక్కడ తప్పు చేశానో తెలుసుకున్నాను. మా నాన్న సహకారంతో మార్పులు చేశాను. ఖర్చులు తగ్గించుకునేందుకు కొన్ని మార్పులు చేశాను. ఆదర్శ రైతులను కలిశాను. వాళ్ల అనుభవాలు విన్నాను. వాళ్ల సాగు పద్ధతులు దగ్గరగా చూశాను. ఏటా భూసారం తగ్గుతూ ఉంటుంది.

మా పొలంలో మట్టిని పరీక్షిస్తే కర్బన శాతం తక్కువగా ఉంది. భూసారాన్ని పెంచేందుకు చింతల వెంకటరెడ్డి, గోపాల్ బాయ్ సుతారియా, పాలేకర్ పద్ధతులు పాటించాను. గోకృపామృతం, దేశీ ఆవు మూత్రం, పేడ ద్వారా నాలుగు రకాల జీవ శిలీంధ్రాలను పెంచాను. పచ్చిరొట్ట, ఎరువులు వేసి నేలలో కర్బన శాతం పెంచాను. మట్టిలో సూక్ష్మజీవులను పెంచేందుకు వాటికి కావాల్సిన ఆహారం వేసి సారవంతం చేశాను. ఆ తర్వత దిగుబడితోపాటు లాభం వచ్చింది. ఇక వెనుదిరిగి చూడలేదు. ప్రయోగాలు, పరిశోధనతో అనేక పంటలు పండించాను. నా క్షేత్రంలో ఆచరించిన పద్ధతులు, వాటి ఫలితాలను తోటి రైతులకు, శాస్త్రవేత్తలకు చెబుతున్నాను. పంటలతోపాటు నేలను సారవంతం చేసే అవగాహనా పెంచుకున్నాను. హైదరాబాద్ సమీపంలోని క్షీరసాగర్ గ్రామంలో 100 ఎకరాల చౌడు భూమిని సారవంతంగా మార్చాను.

సాగుబాటలో విజయాలెన్నో: ఎదసాగు విధానంలో పొలంలో నేరుగా వరి విత్తనాలు నాటాను. సాధారణ నాటు వేసే పద్ధతిలో వరి సాగుకు ఎకరానికి 25 కేజీల విత్తనాలు అవసరం. ఎదసాగు పద్ధతిలో 15 కేజీలు సరిపోయాయి. ఎకరానికి పది కేజీల విత్తనాలు, నాటు కూలీ ఖర్చు తగ్గాయి. నా వ్యవసాయ విధానం చూడటానికి అప్పటి ఎంపీలు కల్వకుంట్ల కవిత, బోయినపల్లి వినోద్ కుమార్ సందర్శించారు. అభినందించారు. ఈ వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకునేందుకు ప్రధానమంత్రి మోదీ నాలుగు సార్లు నాతో మాట్లాడారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో నాతో, నా కుటుంబంతో ఆయన ఎనిమిది నిమిషాలపాటు ముచ్చటించారు. నా అనుభవాలు పాఠాలుగా చెప్పాలని సూచించారు. అంతకుముందు రైతుల ఆదాయం రెట్టింపు కార్యక్రమంలో నాలుగు సార్లు ప్రధా కలిసి మాట్లాడాను. పంటకు కావాల్సిన సమగ్ర పోషకాలను అందించేలా నేలను సారవంతం చేయడం, తెగుళ్ల నివారణలో తోటి రైతులతో, శాస్త్రవేత్తలతో నా అనుభవాలు పంచుకుంటున్నాను. ఈ కృషికిగాను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ 2021లో ఇన్నొవేటివ్ ఫార్మర్ అవార్డ్ ప్రదానం చేసింది. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫెలో ఫార్మర్ అవార్డ్ ప్రకటించింది. పంట చేతికొచ్చినంత సంతోషంగా ఉంది.

# మద్యపానంతో క్యాన్సర్ ముప్పు

### 7రకాల క్యాన్సర్లకు కారణమవుతున్న ఆల్కహాల్
### దాని సేవనంలో సురక్షిత మోతాదు ఉండదు
### అమెరికా సర్జన్ జనరల్ నివేదికలో వెల్లడి



న్యూయార్క్ : సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది. మద్యపానంలో సురక్షిత మోతాదు అనేదేమీ ఉండదని, ఎంత తాగినా ఆరోగ్యానికి నష్టం తప్పదని స్పష్టం చేసింది. పొగాకు లాగానే మద్యపానం కూడా క్యాన్సర్‌కు కారణమవుతుందని స్పష్టం చేసింది. మద్యపానంతో క్యాన్సర్ ముప్పుపై శుక్రవారం అమెరికా సర్జన్ జనరల్ డాక్టర్ వివేక్ మూర్తి ఒక నివేదికను విడుదల చేశారు. అమెరికాలో వైద్యపరంగా సర్జన్ జనరల్ హోదా కీలకమైనది. దేశాధ్యక్షుడు స్వయంగా నియమించే సర్జన్ జనరల్.. దేశ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మార్గదర్శకాలను జారీ చేస్తారు. 2014 నుంచి అమెరికన్ క్యాన్సర్ సొసైటీతో పాటు వివిధ సంస్థలు క్యాన్సర్‌పై చేసిన అధ్యయనాల ఆధారంగా అమెరికా సర్జన్ జనరల్ ఈ నివేదికను విడుదల చేశారు. మద్యపానం వల్ల రొమ్ము, కొలొరెక్టల్(పెద్ద పేగు), అన్నవాహిక, కాలేయ, నోటి, గొంతు, స్వరపేటిక క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొన్నది. ధూమపానం వల్ల 19 శాతం క్యాన్సర్ కేసులు,

29 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని, అధిక శరీర బరువు వల్ల 7.8 శాతం క్యాన్సర్ కేసులు, 6.5 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఈ రెండింటి తర్వాతి స్థానంలో మద్యపానం ఉందని, 5.6 క్యాన్సర్ కేసులకు, 4 శాతం క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమని వెల్లడించింది.

# అధికార బలం.. అవినీతికి ఊతం



**పుట్టపర్తి,తెలంగాణ దిశ:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణశాఖ ఏఈ హరిప్రసాద్‌రెడ్డి అవినీతి, అక్రమాలకు అడ్డే లేకుండా పోయింది. ఎందుకంటే ఆయన అవినీతి కార్యాకలాపాల్లో అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు భాగస్వామ్యం ఉ ంటడమే. ఒక మండలంలో అవినీతికి పాల్పడటం.. మరో మండలానికి బదిలీ కావడం.. ఇలా ఐదేళ్లపాటు ఇష్టారాజ్యంగా ఏఈ వ్యవహరించాడు. జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించకుండానే బిల్లులు స్వాహా అయ్యాయి. అవినీతి ఆరోపణలు బహిర్గతమై ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా విచారణ చేపట్టిన దాఖలాలు లేవు. వైకాపా నాయకుల అండదండలతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగింది. పెనుకొండ, నల్లమాడ, కొత్తచెరువు, ఓడీసీ మండలాల్లో హరిప్రసాద్‌రెడ్డి స్వాహాపర్వం యథేచ్ఛగా సాగింది. కొత్తచెరువు మండలంలో 6వేల బస్తాల సిమెంటు స్వాహా చేయడంతోపాటు లబ్ధిదారులకు అందాల్సిన దాదాపు వెయ్యి టన్నుల ఇసుక కూపన్లను పక్కదారి పట్టించిన వైనంపై 'ఇవ్వకున్నా ఇచ్చినట్లు...అంతా కనికట్టు' శీర్షికన 2022, మేలో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. అప్పట్లోనే అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చినా అధికారులు మిన్నకుండిపోవడం గమనార్హం. ఓడీసీ మండలంలో వైకాపా నాయకులు గృహాలు నిర్మించకుండానే బిల్లులు వారి ఖాతాలకు జమ చేసుకుని స్వాహా చేసినట్లు అధికారుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. దాదాపు రూ. 1.20 కోట్లు అవినీతి జరిగినట్లు వెలుగులోకి వచ్చింది. నలుగురు పిల్లలు ఉన్నారు. తాత్కాలిక గుడారంలో తలదాచుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నాలుగేళ్ల క్రితం అప్పుడున్న ఏఈ ఇల్లు కట్టిస్తానని రూ. 60 వేలు తీసుకున్నారు. పునాది వేసి సిమెంటు ఇటుకలు ఇచ్చారు. మూడేళ్లుగా ఏఈ కనిపించలేదు. ఎవరిని అడగాలో తెలియలేదు. గృహ నిర్మాణశాఖ ఏఈ హరిప్రసాద్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాం. ఇటీవల ఓడీసీ మండలంలో జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణంలో రూ. 1.20 కోట్లు అవినీతికి పాల్పడినట్లు గుర్తించాం. కలెక్టర్ అరుణ్‌బాబుకు నివేదిక అందజేశాం. అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనారోగ్యంతో ఉన్న భర్త, ఆరుగురు పిల్లల పోషణ భారం నాదే. ప్రభుత్వం ఇచ్చే మొత్తానికి అదనంగా ఇస్తే ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన రూ. 1.20 లక్షలతోపాటు అప్పుచేసి రూ. 95 వేలు ఏఈకి ఇచ్చాను. పైకప్పు అయ్యాక ఆచూకీ లేకుండా పోయారు. మిగిలిన ఇంటి పని పూర్తి చేయలేదు.

# అక్రమ క్వారీయింగ్‌పై చర్యలు తీసుకోవాలి

### అధికారులకు ఎమ్మెల్యే భానుప్రకాష్ ఆదేశం




**విజయపురం,తెలంగాణ దిశ:** మండలంలో గత ప్రభుత్వంలో అక్రమ ంగా కొండల నుంచి తోడేసిన గ్రావెల్ క్వారీపై సమగ్ర విచారణ నిర్వ హించి సంబం ధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జమున అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లా డారు. గత ప్రభుత్వంలో కొండల నుంచి గ్రావెల్ మట్టిని అక్రమంగా ఒక సర్వే నంబరులో అనుమతి తీసుకుని మరోచోట మట్టి తవ్వి అక్రమంగా సరిహద్దున ఉన్న తమిళనాడుకు తరలించి సొమ్ము చేసుకు న్నార న్నారు. ఇందుకు అధికారులు వత్తాసు పలికారని, ఇకపై అలాంటి ఆటలు సాగవన్నారు. అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోకుంటే వారిపై చర్యలు తప్పవని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎక్కడ క్వారీ మైనింగ్ సంబంధించిన లారీలు అక్రమంగా తిరిగితే సీజ్ చేయాలన్నారు. మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై ఉన్న ఫిర్యాదులు విచారించి చర్యలు తీసుకోవాలని, తాగునీటి సమస్య పరిష్కరించాల న్నారు. డీఎస్పీ నరసింహమూర్తి, ఎంపీడీవో బ్రహ్మయ్య, తహసీల్దారు మల్లికార్జునరావు, జడ్పీటీసీ సభ్యురాలు రేవతి, అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను తెదేపా శ్రేణులు నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ క్వారీ, గ్రావెల్ తరలిం పును నిలిపి వేయాలంటూ గ్రామస్థులు, యువత నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని వనదుర్గాపురం పంచాయతీ పరిధి సరిహద్దులో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్న క్వారీని వెంటనే నిలిపివేయాలని నినదించారు.
వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం నుంచి తమిళనాడుకు చెందిన వ్యక్తి క్వారీ నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం నుంచి కొంతమేరకు అనుమతి తీసుకొని కొండలు కూడా కొట్టేశాడని వాపోయారు. రాత్రికిరాత్రి బిల్లులు లేకుండా గ్రావెల్‌ను తమిళనాడుకు తరలించి లక్షల్లో వ్యాపారం సాగిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. అనుమతి పత్రాలు చూపాలని అడిగితే బెదిరిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా అధికా రులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రభు త్వానికి ఆదాయం చేకూర్చేలా చూ డాలని గ్రామస్థులు కోరారు.

# శాంతి భద్రతలకు..విఘాతం కలిగించొద్దు

### ఎంపీ మిథున్‌రెడ్డికి పోలీసు నోటీసులు



**తిరుపతి,తెలంగాణ దిశ:** పుంగనూరు నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎలాంటి సమావేశాలు, సభలు నిర్వహించేందుకు వెళ్లకూడదని, నియోజకవర్గ పర్యటనను విరమించుకోవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి పోలీసులు సూచించారు. పుంగనూరులో కార్యకర్తలతో సమావేశం నిర్వహించేందుకు తిరుపతిలోని తన నివాసం నుంచి బయల్దేరేందుకు యత్నించిన ఎంపీకి ఏఎస్పీ కులశేఖర్ సమక్షంలో పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఎంపీ మిథున్‌రెడ్డి గృహ నిర్బంధంపై పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి స్పందించారు. ఎంపీ చేసిన ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. గతంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు, చేసిన దాడులు ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. గత రెండు సంవత్సరాల్లో ప్రతిపక్షంపై చేసిన దాడులు, అణచివేత కార్యక్రమాలు మీతండ్రిని అడిగి తెలుసుకోవాలన్నారు. తెదేపాకార్యకర్తలపై 307 కేసులు పెట్టారన్నారు. ఎన్ని ఛార్జిషీట్లు వేశారో, పుంగనూరు నియోజకవర్గంలో పెట్టిన కేసులు, జరిగిన అరాచకాలపై ఒక క్యాసెట్ రూపంలో పంపమంటే పంపిస్తామన్నారు. ఎన్ని రోజులు తెదేపా కార్యకర్తలు ఇళ్లు వదిలి అజ్ఞాతంలో గడిపారో ఓసారి తెలుసుకోవాలని చెప్పారు.

# ఏడీబీ రోడ్డు పనులు ముమ్మరం



**రంగంపేట,తెలంగాణ దిశ:** ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు ఇక పూర్తిస్థాయిలో కొనసాగ నున్నాయి. రాజానగరం, రంగంపేట మధ్య అత్యంత దయనీయంగా తయారైన ఈ రోడ్డు మరమ్మతుకు బీఎస్ఆర్ సంస్థ ఆదివారం చర్యలను చేపట్టింది. గోవిందరాజపురం, వెంకన్నపేట, వడిశలేరు, రామస్వామిపేటల వద్ద ఏర్పడిన భారీ గోతుల్లో మెటల్ వేసి పూడ్చే పనులు జరిగాయి. ఈ గోతుల వల్ల ఇక్కడ కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయే పరిస్థితి ఉండేది. బురద, వర్షపు నీరు వెళ్లేందుకు భూమిలో పైపులైను ఏర్పాటు కోసం యంత్రాలతో కాలువను తవ్వారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల తో ఈ పనులకు తరచూ ఆటంకం కలిగింది.


### దాహం తీరాలంటే..
# సరిహద్దు దాటాల్సిందే



**ఆదోని,తెలంగాణ దిశ:** తాగునీటి సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. కానీ వర్షాకాలం మొదలైనా.. పల్లెలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పశ్చిమ ప్రాంతంలో గుక్కెడు నీటి కోసం గ్రామీణులు అల్లాడుతున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు చేతులెత్తేశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఎవరైనా అడిగితే రోజు విడిచి రోజు తాగునీరు అందిస్తామని లెక్కలు చెబుతారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. కర్ణాటక గ్రామాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కొలువుదీరిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజల నీటి కష్టాలు తీరుతాయని జనం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతం ఎక్కువ శాతం ఎల్లెల్సీ కాల్వపై ఆధారపడి ఉంది. ఎల్లెల్సీకి నీరు బంద్ చేయడంతో సమస్య తలెత్తింది. తుంగభద్ర డ్యాం నీటి మట్టం పెరిగిన తర్వాత కాల్వకు విడుదల చేసే అవకాశం ఉంది. ఆదోని ఉమ్మడి డివిజన్‌లో 32 ఎస్ఎస్ ట్యాంకులు ఉన్నాయి. సుమారు ఎస్ఎస్ ట్యాంకుల్లో 50 శాతం దాక నీరు నిల్వ ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. గ్రామాల్లో బిందెడు నీటి కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి పథకాలు ఉన్నా.. నీరు అందడం లేదు. ఆదోని, ఆస్పరి, ఆలూరు, తుగ్గలి, కౌతాళం, పత్తికొండ, కోస్గి, మంత్రాలయం తదితర మండలాల్లో నీటి సమస్య నెలకొంది. వర్షాకాలంవచ్చినా.. సమస్య తీరడం లేదు. ఆదోని మండలం సంతేకు డ్లురు, పెద్దహరివాణం ఎస్ఎస్ ట్యాంకులు ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం హొళగుంద మండలం హెబ్బటం నుంచి అరకొర నీటిని సరఫరా చేస్తున్నారు. అరకొరగానే అందుతుండటంతో గ్రామస్థులు కర్ణాటకలోని బియ్యం సూగూరు, ఇటిక్యాల గ్రామాలకు నాలుగు కి.మీ. తాగునీటి కోసంవెళ్తున్నారు. ఆదోనిమండలం మండిగిరి పంచాయతీలో తాగునీటి సమస్య వేధిస్తోంది. వారం, పది రోజులకోసారి నీరు సరఫరా చేస్తున్నా రు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఎలాంటి నీటి సమస్య లేదని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. శాశ్వత పరిష్కరం చూప డంలో విఫలమవుతున్నారు. డివిజన్‌లోని చాలా గ్రామాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# 23 నెలలు.. రూ.1000 కోట్ల నష్టం

### గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోవడంతో సమస్యఅప్రమత్తం
### కాకపోతే నీటి వృథానే- ఏర్పాటుకు మరో రెండు నెలల గడువు



**అద్దంకి,తెలంగాణ దిశ:** ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణ వాసులకు మంచినీరు.. 1.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు. రెండేళ్ల క్రితం ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. వాటిని తిరిగి ఏర్పాటు చేయడంలో నాటి పాలకులు ఆసక్తి కనబరచలేదు. గుండ్లకమ్మ నదిలో ఇసుక తవ్వకాల కోసమే గేట్ల గురించి పట్టించుకోలేదని నాటి తెదేపా నాయకులు ఆరోపించారు. వారి ఆరోపణలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో దెబ్బతిన్న రెండు గేట్లతో పాటు మెతకగా ఉన్న మిగిలిన గేట్లను మార్చేందుకు నీటిపారుదలశాఖ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో తయారైన నాలుగు గేట్లను అమర్చారు. మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరు నాటికి బిగిస్తామని చెబుతున్నారు. 2022 ఆగస్టు 31న మూడో నంబరు గేటు, 2023 జూన్ 6న రెండో నంబరు గేటు కొట్టుకుపోయాయి. ఈ కారణంగా జలాశయంలోని నీరు మొత్తం సముద్రం పాలైంది. పడవలు, వలలు, చేపలు మొత్తం కొట్టుకుపోయాయి. ప్రస్తుతం జలాశయం వెనుక నీరు లేకపోవటంతో ఖాళీ భూముల్లో నిర్వాసితులు పశుగ్రాసం సాగు చేస్తున్నారు. గుండక్లమ్మ జలాశయం ఆధారంగా సుమారు రెండు వేలమంది జాలర్లు చేపల వేట ఆధారంగా జీవనం సాగించారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన జాలర్లు కుటుంబాలతో సహా ఇక్కడే దీనిపై ఆధారపడ్డారు. ఒక్కో జాలరి సుమారు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టి వల, పడవ ఏర్పాటు చేసుకున్నారు. ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవటంతో వారి పెట్టుబడి మొత్తం సముద్రం పాలైంది. చేసేది లేక వారంతా సొంత ప్రాంతాలకు తరలివెళ్లారు. స్థానికంగా ఉన్న జాలర్లు చేపలవేట వృత్తికి దూరమై కట్టెలు కొట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరికొంత మంది దినసరి కూలీలుగా మారారు. 70 వేల ఎకరాల ఆయకట్టుకు రెండు పర్యాయాలు కలిపి 1.40 లక్షల ఎకరాలకు నీరు అందించడం అనేది రెండేళ్లుగా జరగలేదు. ఆయకట్టులోని భూములున్న రైతులు అధికశాతం వాణిజ్య పంటల వైపు దృష్టి సారించాల్సి వచ్చింది. ఒంగోలు పట్టణానికి మంచినీటి సమస్య ఏర్పడింది. భూగర్భజలం అడుగంటడంతో పరివాహకంలోని రైతులు నీళ్లకోసం ఇబ్బందులు పడ్డారు. నష్టం అంచనా ఇలా..: ఒక్కో జాలరి చేపలు పట్టుకోవటం, విక్రయం ద్వారా నెలకు రూ. 25 వేల వరకు ఆదాయం సమకూర్చుకుంటాడు. మొత్తం రెండు వేల మంది జాలర్లు కలిపి రూ. 5 కోట్ల వరకు నష్టపోయారు. 23 నెలలకు రూ. 115 కోట్ల వరకు నష్టపోయినట్లే. అలాగే ఆయకట్టులోని రైతులు ఒక్కొక్కరూ ఏడాదికి ఎకరాకు గరిష్ఠంగా రూ. 30 వేల వరకు ఆదాయం సమకూర్చుకుంటున్నారు. ప్రస్తుతం జలాశయంలో నీరు లేకపోవటంతో కేవలం ఒక పంటకు మాత్రమే పరిమితమవుతున్నారు. రెండేళ్ల కాలపరిమితితో ఒక్కో రైతు సుమారు రూ. 60 వేల వరకు నష్టపోయినట్లు లెక్కేస్తే మొత్తంగా 1.40 లక్షల ఎకరాలకు గాను రూ. 840 కోట్ల వరకు నష్టపోయినట్లు స్థానికులు అంచనా వేస్తున్నారు.

# కేంద్రం నిధులిస్తే రహ'దారి'




**అమరావతి,తెలంగాణ దిశ:** గుంటూరు నుంచి హైదరాబాద్ మార్గంలో పేరేచర్ల నుంచి కొండమోడు వరకు నాలుగు వరుసల రహదారిగా విస్తరణకు మార్గం సుగమమైంది. అద్దంకి-నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారికి అనుసంధానంగా ఉండే ఈమార్గం రహదారి ప్రమాదాలు, ప్రయాణ సమయం, ఇంధనం ఆదా వంటి లక్ష్యాలతో విస్తరించనున్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని కొండమోడు నుంచి గుంటూరు సమీపంలోని పేరేచర్ల వరకు జాతీయ రహదారి(167ఏజీ)గా కేంద్రం గుర్తించింది. ఈ మార్గం ప్రాధాన్యత దృష్ట్యా విస్తరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. గతేడాది ఆగస్టులో 50కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ. 1032 కోట్లతో టెండరు పిలిచారు. ఈ పనులను రాజేంద్రసింగ్ బేంబూ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ దక్కించుకుంది. భారత్‌మాల పరియోజన కింద రహదారి విస్తరణ చేపట్టారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలోనే మంజూరైనా కేంద్రం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. పల్నాడు జిల్లా నుంచి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన లావు శ్రీకృష్ణదేవరాయలు ఈమార్గానికి నిధులు విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కోరారు. దీంతో త్వరలోనే ఈప్రాజెక్టు పట్టా లెక్కనుంది. పేరేచర్ల నుంచి కొండమోడు మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరించడానికి గుంటూరు, సత్తెనపల్లి ఆర్డీవోల పరిధిలో 234 హెక్టార్ల భూమి సేకరించాలి. సర్వే పూర్తిచేసి ప్రభుత్వ, ప్రైవేటు, అసైన్డు, పోరంబోకు భూములను విభాగాలుగా విభజించి నివేదిక సిద్ధం చేశారు. రహదారి విస్తరణకు ఏ రైతు నుంచి ఎంత భూమి సేకరిస్తారు? ఎంత పరిహారం లభిస్తుందన్న వివరాలు సిద్ధమయ్యా యి. భూసేకరణకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తిచేసి కేంద్రానికి రాష్ట్రం నివేదిక అందించింది. కేంద్రం భూసేకరణకు నిధులు విడుదల చేసినవెంటనే రైతుల ఖాతాల్లో సొమ్ము చేసి గుత్తేదారుకు భూమి అప్పగిస్తారు. నాలుగు వరుసల విస్తరణలో ఒక్కొక్క వైపు 8.75మీటర్ల వెడల్పు రహదారి, డివైడర్1.5మీటర్లు, రెండువైపులా మార్జిన్‌లు కలిపి 22.5మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారు. మేడికొండూరులో 4 నుంచి 5కిలోమీటర్లు బైపాస్, సత్తెనపల్లిలో 11కిలోమీటర్ల బైపాస్ నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం 7 నుంచి 10మీటర్ల వెడల్పుతో రహదారి ఉండడంతో వాహనాల రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణ సమయం పెరుగుతోంది.

# బాధ్యతలు చేపట్టిన యంత్రాంగం

**మాచర్ల,తెలంగాణ దిశ:** సహకార రంగం ప్రక్షాళనకు కూటమి ప్రభుత్వం వడివడిగా చర్యలు చేపట్టింది. 2018లో సహకార సొసైటీల పాలకవర్గాల సమయం ముగిసింది. ఆతర్వాత కొద్దికాలం పాటు వారినే కొనసాగించారు. తర్వాతి ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో వైకాపా పాలనలో సహకార సంఘాల బాధ్యతలను నామినేటెడ్‌గా భర్తీ చేశారు. దీంతో ఈ పదవులను అడ్డు పెట్టుకుని కొందరు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఏడుగురు సభ్యులతో సహకార బ్యాంకు పాలకమండలిని, ముగ్గురు సభ్యులతో ఒక్కొక్క సొసైటీకి కమిటీని ఏర్పాటు చేసింది. వీరిది ఆడిందే ఆట అన్నట్లుగా గత అయిదు సంవత్సరాలు గడిచాయి. అదే స్థాయిలో పలుచోట్ల భారీ కుంభకోణాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకమండలి రాజీనామా చేసి వైదొలిగింది. సొసైటీల త్రిసభ్య కమిటీలు వైదొలగాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చినా మాచర్ల, గురజాల ప్రాంతాల్లోని కొన్ని సంఘాల్లోని కమిటీ సభ్యులు రాజీనామా చేయలేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని 167 సంఘాలకు కూడా ప్రత్యేకాధికారులను నియమించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

సహకార బ్యాంకు అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జిగా జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఇప్పటికే బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం వెలువడిన ఉత్తర్వులతో రోజున ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని అన్ని సొసైటీలలో ప్రత్యేకాధికారులు బాధ్యతలు కేటాయించారు.
వీరంతా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేకాధికా రులుగా బాధ్యతల్లో కొనసాగనున్నారు. వైకాపా సర్కారు డీసీసీబీకి ఎన్నికలు జరపకుండా నామినేటెడ్ విధానంలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేసింది. అయితే అప్పటికే ప్రత్తిపాడు పరిధిలో నకిలీ పాసు పుస్తకాలతో పొందిన కోట్ల రూపాయల రుణాల అవకతవకలు బయట పడినా మంత్రి కనీసం ఆ ఊసెత్తకపోగా..పాలన బాగుందని కితాబిచ్చారు. సహకార వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పుకుంటూ సొసైటీలు, సహకార బ్యాంకుల్లో కోట్ల రూపాయలను వైకాపా పాలనలో నియమితులైన పాలకవర్గాలు బొక్కేశాయి. దీనిపై విచారణకు ఆదేశించినా.. ఒక్కరిపై కూడా చర్యలు చేపట్టిన సందర్భం లేదు.

# ఈ ప్రకృతి విడిది మనమూ బుక్ చేసుకోవచ్చు





పల్లెటూరి వాసన తెలియకుండా పెరిగిందామె! కానీ, ఇప్పుడు పల్లెదనాన్ని పరిచయం చేస్తూ ఆంత్రప్రెన్యూర్‌గా రాణిస్తున్నది. ప్రకృతి ఆరాధకుడైన తన భర్త కలలను సాకారం చేస్తూ.. ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టింది. పచ్చని పొలాలు, పండ్ల తోటల నడుమ మండువా లోగిలి నిర్మించి.. అతిథులకు ఆహ్వానం పలుకుతున్నది. పశు పక్ష్యాదుల పలకరింపులతో అలరారే ఈ సంప్రదాయ గృహాన్ని జాయ్‌ఫుల్ వీకెండ్ డెస్టినేషన్‌గా నిలిపింది. పంటపొలాలు లేనివాళ్లు, పల్లెలకు దూరంగా వచ్చినవాళ్లు.. వారాంతంలో ఇక్కడికి వచ్చి ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. ఏనాడూ పల్లె వాతావరణం తెలియని ఆమె.. పట్నవాసులకు గ్రామీణ వాతావరణాన్ని అందిస్తున్న ది. వ్యవసాయ క్షేత్రాన్ని వ్యాపార కేంద్రంగా మలిచిన గ్రీన్ ఎకర్స్ వ్యవస్థాపకురాలు తల్లా అనిత స్టార్టప్ స్టోరీ ఆమె మాటల్లోనే..

నేను పుట్టింది హైదరాబాద్‌లో. ఇక్కడే పెరిగాను. ఏనాడూ సిటీ దాటింది లేదు. పల్లెటూరు ఎలా ఉంటుందో కూడా తెలియదు. ఉద్యోగరీత్యా కొన్నాళ్లు అమెరికాలో ఉన్నాం. మా ఆయన తల్లా వెంకటేశ్వర్‌కు వ్యవసాయం అంటే చాలా ఇష్టం. ఆయనతో కలిసి వ్యవసాయక్షేత్రంలోకి అడుగుపెట్టాను. అదే గ్రీన్ ఎకర్స్ వీకెండ్ హోమ్‌కు బీజం వేసింది. 1999లో సన్నిహితులతో కలిసి కొనుగోలు చేసిన ఐదు ఎకరాల భూమిలో ఆర్గానిక్ వ్యవసాయం మొదలుపెట్టాం. అలా గ్రీన్ ఎకర్స్ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఆర్గానిక్ ఫార్మింగ్ చేసినా అంతగా గిట్టుబాటు కాలేదు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే ఆలోచన వచ్చింది. అలా పదేండ్ల కిందట మా వ్యవసాయ క్షేత్రంలో అర ఎకరం విస్తీర్ణంతో తాతలనాటి మండువా ఇల్లు కట్టించాం. చుట్టూ ఆరు ఎకరాల్లో తోటలు పెంచి వీకెండ్ డెస్టినేషన్ హోమ్‌గా దీనిని తీర్చిదిద్దాం. నిత్యం బిజీగా ఉంటూ, ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలుసుకోవడానికి ఓ అందమైన వేదిక ఇది. మా ఆయన సహకారంతో మా వ్యవసాయక్షేత్రాన్ని ఎకో ఫ్రెండ్లీ విహార కేంద్రంగా మలిచాను.

**ఇల్లే అర ఎకరం:** కేరళ, కొచ్చి లాంటి ప్రాంతాలను సందర్శించినప్పుడు అక్కడ కనిపించే మండువ లోగిళ్లు నాకెంతో నచ్చాయి. వాటిని ఆదర్శంగా తీసుకొని దీనిని రూపకల్పన చేశాను. వీకెండ్‌లో సరదాగా పంటపొలాలు, పచ్చని చెట్ల నడుమ స్వచ్ఛమైన ప్రాణవాయువుతో పునరుత్తేజం కలిగించే ఫార్మ్ స్టే హోమ్ నిర్మాణం కోసం ఎంతగానో అధ్యయనం చేశాను. ఎన్నో పర్యాటక ప్రాంతాలను సందర్శించి అరుదైన కళాకృతులు సేకరించా. నిర్మాణ శైలిలోనూ ప్రత్యేకత కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నా. కనుచూపు మేరలో చిక్కటి పచ్చదనంతో దీనిని తీర్చిదిద్దాం. అర ఎకరంలో విస్తరించిన ఈ ఇంట్లో ఆరు పడకగదులు, విశాలమైన సిట్ అవుట్, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేశాం. ఒకసారి గ్రీన్ ఎకర్స్‌లో అడుగుపెడితే.. ప్రపంచాన్ని మర్చిపోయి సరదాగా కాలం గడిపేయొచ్చు.

**పసందైన విందు:** యాంత్రిక జీవనంతో పోటీపడుతూ బంధాలకు దూరమైన ఎంతోమంది ఈ పచ్చని పొలాలు, పక్షుల రాగాల నడుమ సేదతీరుతున్నారు. కాంక్రీట్ జంగిల్‌లో బతుకుతున్న ఈ తరానికి మన మూలాలను పరిచయం చేయాలన్న మా సంకల్పం దీంతో నెరవేరింది. గ్రీన్ ఎకర్స్ చుట్టూ పది ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తున్నాం.

ఇక్కడ పండించిన వాటినే అతిథులకు భోజనంగా అందిస్తున్నాం. గ్రీన్ ఎకర్స్‌కు ఒకసారి వచ్చిన వారంతా మళ్లీ మళ్లీ రావడానికి ఉత్సుకత చూపుతున్నారు. పంట పొలాల మధ్య హాయిగా కాలం గడుపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు నుంచి కూడా గ్రీన్ఎకర్స్‌లో గడిపేందుకు ఔత్సాహికులు వస్తున్నారు. విదేశాల్లో స్థిరపడి, స్వదేశానికి వచ్చినవాళ్లు తమ బంధువులతో ఇక్కడ గెట్ టుగెదర్ జరుపుకొంటున్నారు.

**అచ్చెరువొందేలా..:** ఈ స్టే హోమ్ నిర్మాణ శైలి ప్రత్యేకంగా ఉంటుంది. దీనికోసం దక్షిణ భారతంలో కొన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, అక్కడ నుంచి పురాతన ఫర్నీచర్ సేకరించాను. ఈ లోగిలిలో కిటికీలు, ప్రధాన ద్వారాలు, తలుపులు, స్తంభాలన్నీ కూడా వంద సంత్సరాల కిందట డిజైన్ చేసినవాటి శైలిలో ఉంటాయి. ఇంటి ఆవరణ, పరిసరాలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. పిల్లగాలికి ఊగుతూ చిన్నారులను జోలపుచ్చే ఊయలలు, నులక మంచాలు, పడుకునేందుకు పెద్ద పీటలు ఇలా ఇక్కడున్నవన్నీ అచ్చెరువొందిస్తాయి. యూఎస్‌లో స్థిరపడిన మా పిల్లలు కరోనా సమయంలో ఇక్కడికి వచ్చారు. మూడు నెలలు గ్రీన్ ఎకర్స్‌లో మేమంతా హాయిగా గడిపాం. అదే ఆనందాన్ని నాతోపాటు మరెన్నో కుటుంబాలకు అందిస్తున్నాను. ఇంతకీ మా గ్రీన్ ఎకర్స్ ఫార్మ్ స్టే హోమ్ ఎక్కడున్నది చెప్పలేదు కదూ! తెలంగాణలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట క్షేత్రానికి దగ్గర్లో, కూనూరు గ్రామ సమీపంలో ఈ ప్రకృతి నిలయం ఉంది.

## పౌరసేవల్లో డేటా రక్షణ ముఖ్యం

### సమాచార దుర్వినయోగంపైనా దృష్టి అవసరం

**అమరావతి,తెలంగాణ దిశ:** ఎపిలో 150 రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందించడం జరుగుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా పలు రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి. మంత్రి లోకేశ్ తీసుకున్న చొరవ కారణంగా, కుల, ఆదాయ ధృవీకరణ వంటి అనేక పత్రాలను నేరుగా పొందే అవకాశం ఏర్పడింది. అయితే డేటా రక్షణ చట్టం లేకుండా కేవలం వాట్సాప్ ద్వారా అందిస్తే పౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమన్న వాదనలు వస్తున్నాయి. ఆందోళన కూడా వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో వాట్సాప్ ద్వారా ఈ గవర్నెన్స్ సేవలు అందించేందుకు కంపెనీలతో ఒప్పందం చేసుకున్నట్లు దాన్ని 18వ తేదీన ప్రారంభించబోతున్నట్లు సిఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. ఏదైనా ఒక సర్టిఫికెట్ కావాల్సి వస్తే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, వాట్సాప్‌లో అవి భద్రంగా ఉంటాయన్న గ్యారంటీ లేదన్న వాదన వస్తోంది. వాటిని దుర్వినియోగం చేయరన్న చట్టబద్ధ హామీ లేదు. 2018 నుండి డేటా ప్రైవసీ చట్టం పెండింగ్‌లోనే ఉందని, అది చట్టం కాకుండా ఇలాంటి ఒప్పందాలు పౌరుల వ్యక్తిగత భద్రతకు ముప్పని అంటున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఊడా ఇదేరకమైన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఆధార్ సహా అనేక రకాల డాక్యుమెంట్లు దుర్వినియోగమైన విషయం విదితమేనని పేర్కొన్నారు. పౌర సేవలు వేగంగా అందుతాయో లేదో గ్యారంటీ లేదని, కానీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాలకు డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే మీ సేవ, సచివాలయ వ్యవస్థలున్నాయని, వాట్సాప్‌తో ఒప్పందం చేసుకుని సచివాలయ సిబ్బందిని తగ్గించాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, దీనివల్ల మీ సేవ సిబ్బంది నిరుద్యోగులవుతారని అన్నారు.

గోప్యంగా ఉండాల్సిన పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని అంబానీ, మెటా వంటి కార్పొరేట్ కంపెనీలపరం చేయడం అభ్యంతరకరమని పేర్కొన్నారు. డేటా ప్రైవసీ రక్షణ చట్టం వచ్చేంత వరకు ఈ ఒప్పందాన్ని అమలు చేయొద్దని, సచివాలయ సిబ్బందిని కుదించొద్దని, మీసేవా కేంద్రాలకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి సేవలు అందించడంతో పాటు, చట్టబద్ధత కూడా ముఖ్యమని గుర్తించి, డేటా రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# పెరుగుతున్న విద్యుత్ వినియోగం



### రెండు నెలలుగా 65 మిలియన్ యూనిట్ల డిమాండ్

### చలి తీవ్రత పెరిగినా.. తగ్గని విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్,,తెలంగాణ దిశ:** :సాధారణంగా చలికాలంలో విద్యుత్ వినియోగం తగ్గుతుంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ఈసారి గ్రేటర్‌లో చలి ఎక్కువగానే ఉన్నా విద్యుత్ వినియోగం మాత్రం పెరుగుతూ ఉన్నది. 2023లో గ్రేటర్ వ్యాప్తంగా 50 నుంచి 55 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవగా.. గత రెండు నెలలుగా ప్రతిరోజూ 60-65 మిలియన్ యూనిట్ల వరకు విద్యుత్ డిమాండ్ నమోదవుతున్నది. 2023లో గ్రేటర్ పరిధిలో విద్యుత్ వినియోగం వార్షిక సగటు డిమాండ్ 2917 మెగావాట్ల నుంచి 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి కూడా 10.18 శాతంగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా గత డిసెంబర్ 19నుంచి రోజూ గరిష్ఠ స్థాయిలో 257 మిలియన్ యూనిట్ల వినియోగమవుతోంది.

2023లో ఇదే సమయానికి 217 మి.యూ.లే ఉన్నది. రోజూ ఏకంగా 40 మిలియన్ యూనిట్ల డిమాండ్ పెరగడంతో డిస్కంలు అప్రమత్తమయినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క గ్రేటర్‌లోనే గతం కంటే అదనంగా 200 మెగావాట్ల డిమాండ్ పెరిగింది. నగరంలో పారిశ్రామిక, గృహ వినియోగం వల్ల ఈ డిమాండ్ అధికమైనట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నగర పరిధిలో 2024 డిసెంబర్ నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. 2023లో 60.26 లక్షలు ఉన్నాయి. సంవత్సర కాలంలో రెండు లక్షల కొత్త కనెక్షన్లు వచ్చాయి.

**ఆ నాలుగు నెలలు కీలకం..:** సాధారణంగా విద్యుత్ వినియోగం మార్చి నుంచి గణనీయంగా పెరుగుతున్నది. ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ స్థాయిలో వాడకం నమోదవుతున్నది. అయితే 2024 మార్చిలో వినియోగం 24.52 శాతం పెరుగుదల కనిపించగా, ఏప్రిల్‌లో 19.66 శాతం, మేలో 13.46 శాతం, జూలైలో 12.91 శాతం పెరుగుదల నమోదైంది. జూన్‌లో మాత్రం వినియోగం తగ్గింది. గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది వేసవికి డిస్కం కార్యాచరణ చేపట్టింది. గత రెండేళ్లలో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా.. ఈ సారి సెంచరీ దాటుతుందని అంచనా వేస్తున్నారు. గరిష్ఠ డిమాండ్ 5 వేల మెగావాట్లకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. జనవరి చివరి వరకు అందుకు తగినట్లుగా పనులు పూర్తి చేయాలని సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ అధికారులను ఆదేశించినా ఇంకా పనుల్లో వేగం పుంజుకోలేదు. సాంకేతిక కారణాల వల్ల ఫిబ్రవరి మొదటి వారం వరకు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు. మరోవైపు గ్రేటర్లో విద్యుత్ వినియోగం పెరగడానికి గృహజ్యోతి పథకం కూడా కారణంగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 10.5 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులున్నారు. వారిలో గతంలో ప్రతినెలా 100 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే లక్షల మంది కనెక్షన్ దారులు గృహజ్యోతి అమలుతో ప్రతినెలా 140-160 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగిస్తున్నారు. మరికొన్నిచోట్ల 180 యూనిట్ల వరకు కరెంట్ వినియోగిస్తుండడంతో విద్యుత్ డిమాండ్ పెరిగింది. గ్రేటర్ పరిధిలోని పది సర్కిళ్లలో అత్యధికంగా సంగారెడ్డి సర్కిల్‌లో 2.13 లక్షల మంది, రాజేంద్రనగర్‌లో 1.33 లక్షలు, హబ్సిగూడ సర్కిల్‌లో 1.28 లక్షలు, మేడ్చల్ సర్కిల్లో 1.15 లక్షల మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉండగా.. వినియోగదారులు ఎక్కువగా ఉన్న సర్కిళ్లలో 2023 కంటే 2024లో 15-20శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది.

## పుంజుకుంటున్న కళ్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు




హైదరాబాద్: ఇటీవల కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లు భారీ పతనానికి గురయ్యాయి. ఈ క్వార్టర్ రిజల్ట్స్ అద్భుతంగా వచ్చినప్పటికీ వరుసగా స్టాక్ ఫాల్ అవుతూ దాదాపు 40 శాతం పడిపోయింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లను పెంచేందుకు మోతీలాల్ ఓస్వాల్ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఫ్రాడ్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. డబ్బులు తీసుకుని కంపెనీ షేర్లను అమాంతం పెంచేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. కంపెనీపై వస్తున్న ఆరోపణలపై యాజమాన్యం స్పందించింది. తమ కంపెనీ షేర్లను పెంచేందుకు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని వివరణ ఇచ్చారు. అయినప్పటికీ షేర్ల పతనం ఆగలేదు. కేవలం రెండు వారాలలోనే రూ.27,400 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయింది. మోతీలాల్ ఓస్వాల్ ఈ ఆరోపణలపై స్పందించింది. తమ కంపెనీ ఫండ్ మేనేజర్లు ఎలాంటి తప్పు చేయలేదని తెలిపింది. కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్ పెంచేందుకు ఎలాంటి అవినీతి చేయలేదని వివరణ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రకటన తర్వాత కల్యాణ్ జ్యువెల్లర్స్ షేర్లలో కదలిక వచ్చింది.

# నిరాశ నిస్పృహలో నేతలు..!


**వరంగల్,తెలంగాణ దిశ:** తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుంది. అయితే క్షేత్రస్థాయిలోని చాలా మంది ముఖ్య నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్నారు. కొంతమందికే అవకాశాలు దక్కగా? మరికొంత మంది నేతలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తైపోయింది. ఓవైపు సంక్షేమ పథకాలను పట్టాలెక్కించే పనిలో ఉంటూనే.. మరోవైపు రాజకీయంగానూ బలపడే అవకాశాలపై ఫోకస్ పెడుతూ వస్తోంది. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలను కూడా చేర్చుకుంది. కట్ చేస్తే.. త్వరలోనే స్థానిక ఎన్నికల నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పాగా వేసి? గ్రౌండ్‌లో మరింత బలపడాలని భావిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్నుంచి? పార్టీలోని చాలా మంది నేతలు పదవులపై ఆశలు పెంచుకున్నారు. రేపు మాపు అంటూ భర్తీ ప్రకటనలు వస్తున్నప్పటికీ? ముహూర్తం మాత్రం ఖరారు కావటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత? కొన్ని పదవులను భర్తీ చేశారు. అయితే ఇంకా చాలా కార్పొరేషన్లతో పాటు జిల్లా, నియోజకవర్గస్థాయిలో నామినేటెడ్ పదవులు ఉన్నాయి. అయితే పార్టీ కోసం పని చేసిన నేతలను గుర్తించి? పదవులను ఇవ్వాలని నేతలు కోరుతున్నారు. ఇదే విషయాన్ని పదే పదే అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్తున్నారు. ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు.గతేడాది చివరల్లోనే పీసీసీ అధ్యక్షుడిగావ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించారు. ఆయన జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ బలోపేతం కోసం కీలక నిర్ణయాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని పదే పదే స్పష్టం చేస్తున్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా? అందరూ కలిసి పని చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. పని చేసిన వారికే గుర్తింపు ఉంటుందని చెప్పుకొస్తున్నారు. నామినేటెడ్ పదవులే కాదు? పార్టీ కార్యవర్గంలోనూ మార్పులు చేయనున్నారు. పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి? కొత్త నియామకాలను చేపట్టాలని టీపీసీసీ భావిస్తోంది. అయితే నామినేటెడ్ పదవులతో పాటే కార్యవర్గంలో కూడా మార్పులు చేసే విషయంపై అధినాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలిస్తోంది. ఇటీవలే మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్? ఈనెలాఖరా నాటికి నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తామని ఓ ప్రకటన కూడా చేశారు. అధినాయకత్వం గ్రీన్ సిగ్నల్ రాగానే?. ఈ ప్రక్రియ పట్టాలెక్కుతుందని చెప్పుకొచ్చారు.అటు ప్రభుత్వంలో ఇటు పార్టీలో పదవుల భర్తీ ఆలస్యం అవుతుండటంతో పార్టీలోని నేతలు పూర్తి నిరాశ నిస్పృహలో ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే ముందే..నామినేటెడ్ పోస్టుల భర్తీని పూర్తి చేయాలని నేతలు కోరుతున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో? రాష్ట్ర నాయకత్వం ఏం చేయబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ టీపీసీసీ నిర్ణయం తీసుకున్నా? ఢిల్లీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుదా..? లేక మరికొన్ని రోజులు ఆపుతుందా..? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సి ఉంటుంది.పార్టీ పరంగా భర్తీ ప్రక్రియ ఆలస్యమవుతున్నప్పటికీ పదవులు ఆశిస్తున్న నేతలు? మాత్రం వెనక్కి తగ్గటం లేదు. ఎవరికి వారుగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.కింది స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు పావులు కదుపుతున్నారు. ఎలాగైనా పదవి దక్కించుకోవాలని? రాజకీయంగా బలప డాలని చూస్తున్నారు. ప్రస్తుతం ఆశల పల్లకిలో ఉన్న నేతల్లో ఎంత మందిని అదృష్టం వరిస్తుందో చూడాలి?!

## ఆలయ భూముల్లో సోలార్ పవర్ ఉత్పత్తి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయ భూముల్లో సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయనున్నారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తొలుత 22 దేవాలయాల పరిధిలోని 719.12ఎకరాల్లో వీటిని నెలకొల్పేందుకు ప్లాన్ రెడీ అయింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద సోలార్‌ప్లాంట్లను నెలకొల్పి సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రాథమికంగా నిర్ణయించింది. అందుకు అధికారులు గుర్తించిన 719.12 ఎకరాల ఆలయాల భూముల్లో అత్యధికంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే 356.34 ఎకరాల స్థలాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌జిల్లాలో 109.06 ఎకరాలు, ఆదిలాబాద్ జిల్లాలో 96.36 ఎకరాలు గుర్తించారు. మిగిలిన స్థలాలు ఇతర జిల్లాల్లో ఉన్నాయి.

# టిక్‌టాక్ ఈజ్ బ్యాక్..

## ట్రంప్ హామీతో యాప్ సేవల పునరుద్ధరణకు శ్రీకారం




ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ అగ్రరాజ్యం అమెరికాలో మూగబోయిన విషయం తెలిసిందే. జనబాహుల్యంలో విశేష ఆదరణ పొందిన ఈ షార్ట్ వీడియో యాప్‌ను నిషేధించేందుకు తీసుకొచ్చిన చట్టం ఆదివారం నుంచే అమల్లోకి రావడంతో తన సేవలను సంస్థ ఒకరోజు ముందే నిలిపివేసింది. ఈ విషయాన్ని స్వయంగా ఆ కంపెనీ మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ శనివారం ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే టిక్‌టాక్ మరో ప్రకటన చేసింది. యూజర్లకు తిరిగి సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. ఈ మేరకు 'యూఎస్‌లో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అంటూ పోస్టు పెట్టింది. టిక్‌టాక్ సేవలకు సంబంధించి కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. టిక్‌టాక్ కంపెనీలో కనీసం 50 శాతం వాటా అమెరికా పెట్టుబడిదారుల చేతిలో ఉండేలా షరతులు విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా వాటి సేవలను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. తన ప్రమాణం తర్వాత ఈ ఆర్డర్ పై సంతకం చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. అయితే, 50 శాతం షరతుకు అంగీకరించాలని సూచించారు. తాము తమ వ్యాపారాన్ని చైనాకు గానీ, ఇతరులకు గానీ అప్పగించాలని అనుకోవడం లేదన్నారు. ఇలా చేయడం ద్వారా తమ దేశ పౌరుల డేటా చైనాకు చేరుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనపై టిక్‌టాక్ స్పందించింది. అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణపై ట్రంప్ నుంచి భరోసా లభించడంతో ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు ఓ ట్వీట్ పెట్టింది. 'మా సర్వీస్ ప్రొవైడర్లతో కుదిరిన ఒప్పందం ప్రకారం.. అమెరికాలో తిరిగి టిక్‌టాక్ సేవలను పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ విషయంలో కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సర్వీస్ ప్రొవైడర్లు ఎదుర్కొనే పెనాల్టీలపై ఆయన హామీ ఇచ్చారు. ఫలితంగా 17 కోట్ల మంది అమెరికన్లకు టిక్ టాక్ సేవలు అందుతాయి. 70 లక్షల చిన్న వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఇది ఏకపక్ష సెన్సార్‌షిప్‌కు వ్యతిరేకంగా ట్రంప్ ఇచ్చిన బలమైన స్టాండ్. టిక్‌టాక్‌ను తిరిగి కొనసాగిస్తూ దీర్ఘ కాలిక పరిష్కారాల కోసం అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి పని చేస్తాం' అని తెలిపింది. మరో సందేశంలో 'అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నాల ఫలితంగా.. అమెరికాలో టిక్‌టాక్ ఈజ్ బ్యాక్' అని పేర్కొంది. 2017లో ప్రారంభమైన టిక్‌టాక్‌ను భారత్ సహా అనేక దేశాలు ఇప్పటికే నిషేధించారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా దీని వినియోగ ంపై ఆంక్షలు విధించాయి. ఈ నేపథ్యంలో చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే నిషేధం ఎదుర్కోవాల్సిందేనంటూ అమెరికా ప్రతినిధుల సంభ ఇటీవల ఒక బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అదేవిధంగా జనవరి 19 లోగా యూఎస్ టిక్‌టాక్‌ను విక్రయిస్తారా? లేదా నిషేధాన్ని ఎదుర్కొంటారా? ఏదో ఒకటి నిర్ణయించుకోవాలంటూ అమెరికా సుప్రీం కోర్టు బైట్‌డ్యాన్స్‌కు డెడ్‌లైన్ విధించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే దేశంలో తన సేవలను నిలిపివేస్తున్నట్లు తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. అయితే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత టిక్‌టాక్ పునరుద్ధరణకు ప్రయత్నించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఈ క్రమంలో ట్రంప్‌నుంచి భరోసా లభించడంతో అమెరికాలో తమ సేవలు పునరుద్ధరణకు టిక్‌టాక్ శ్రీకారం చుట్టింది.

# ఘనం.. పీవీ వనం

## సువాసనల గ్రాసం!




వృక్షశాస్త్రంలో నిమ్మగడ్డిని 'సింబోపొగాన్ సిట్రేటస్' అని పిలుస్తారు. ఈ గడ్డి మూడు నుంచి నాలుగు అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. నిమ్మగడ్డిని నులిపితే సువాసన వస్తుంది. దీనినుంచి సుగంధ తైలాన్ని తీస్తారు. వంటకాలు, అత్తరు, సౌందర్య సాధనాలు, ఔషధాల తయారీలో నిమ్మగడ్డిని ఉపయోగిస్తారు. ఈ గడ్డితో లెమన్ టీ తయారుచేస్తారు. లెమన్ టీ తాగితే శరీరంలో మలినాలు తొలగిపోతాయి. నిమ్మ ఆకుల్లో 'సిట్రాల్' ఉంటుంది. దీన్ని విటమిన్ ఎ తయారీకి ఉపయోగిస్తారు. గ్రీకులు, రోమన్ల కాలం నుంచే లెమన్ గ్రాస్‌ను చికిత్సలో ఉపయోగించినట్టు చరిత్ర చెబుతున్నది. లెమన్ ఆయిల్ నీళ్లలో కలిపి ఇంటిని తుడవడం వల్ల క్రిమికీటకాలు నశిస్తాయి. అంతేకాదు ఇల్లంతా సువాసన వస్తుంది. ఈ సువాసన శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. నీటి ప్రవాహం వల్ల కోత పడకుండాగట్టుని కాపాడుకునేందుకు ఈ గడ్డిని పెంచుతారు. నిమ్మగడ్డి సంవత్సరం పొడవునా పచ్చగా ఉంటుంది.

ఈ గడ్డిని పశువులు మేయవు. ఇది సులభంగా పెరుగుతుంది. పెంపకానికి శ్రమ అవసరం లేదు. కాబట్టి దీనిని వాణిజ్య పంటగా సాగుచేయడం చాలా సులువు. వరిగడ్డి దుబ్బులాగా పెరిగే నిమ్మగడ్డిని కోసిన కొద్దీ మళ్లీ పెరుగుతుంది.

# 6 ఇంజిన్‌లు, 295 బోగీలు..


## ఇది రైలు కాదు భారీ అనకొండ..

## పొడవెంతో తెలిస్తే..?



సాధారణంగా ఓ గూడ్స్ రైలుకు 25.. లేదా మహా అయితే 50 బోగీలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ రైలుకు ఉన్నది ఏకంగా 295 బోగీలు.. ఈ భారీ అనకొండ ఏ ప్రాంతం నుంచి.. ఎక్కడి వరకు వెళ్తుందో ఇప్పుడు తెలుసుకుందామా.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా భారతీయ రైల్వే పేరుగాంచింది. ప్రతీ రోజూ సుమారు 4 కోట్ల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేరుస్తోంది ఇండియన్ రైల్వే. ప్రపంచంలోనే అతి ఎత్తైన వంతెనపై.. అలాగే ప్రకృతి మధ్యలో నుంచి వెళ్లే రైళ్లు ఉన్నాయి. ఈ కోవలోనే భారతదేశంలో అత్యంత పొడవైన రైలు గురించి ఇప్పుడు తెలుసుకుందామా.. సూపర్ వాసుకి.. ఈ కార్గో రైలు పొడవు సుమారు 3.5 కిలోమీటర్లు. ఈ రైలుకు 15-20 కాదు ఏకంగా 295 కోచ్‌లు ఉన్నాయి. ఇక ఆ కోచ్‌లను లాగేందుకు 6 లోకోమోటివ్ ఇంజిన్లు పని చేస్తాయి. ఇంకా చెప్పాలంటే.. ఈ రైలు ఏ స్టేషన్ నుంచైనా దాటాలంటే.. దాదాపుగా గంట సమయం పడుతుంది. ఈ సూపర్ వాసుకి ట్రైన్ ద్వారా దేశంలోని వివిధ గనుల నుంచి సేకరించిన బొగ్గు పెద్ద విద్యుత్ ప్లాంట్లకు రవాణా చేయబడుతుంది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా నుంచి నాగ్‌పూర్‌లోని రాజ్‌నంద్‌గావ్ వరకు సుమారు 27 వేల టన్నుల బొగ్గును తీసుకెళ్తుంది. ఈ రెండు నగరాల మధ్య ఉన్న దూరాన్ని సూపర్ వాసుకి ట్రైన్ దాదాపు 11.20 గంటల్లో కవర్ చేస్తుంది. శివుడి మెడలోని వాసుకి సర్పం పేరును ఈ రైలుకు పెట్టారు. వాసుకిని పాముల రాజుగా పిలుస్తారు. దేవతులు, రాక్షసుల మధ్య సాగరాన్ని మథించడానికి తాడుకు బదులుగా వాసుకిని ఉపయోగించారు. ఈ పొడవైన రైలు కూడా కదులుతున్నప్పుడు, అచ్చం వాసుకి పాములా కనిపిస్తుందట.


# నీళ్ల నిలుపుదల ఎంత సాధ్యం?



కశ్మీర్‌లోని పహెల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత మత ఉగ్రవాదులు 27 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపడంపై మన దేశం తీవ్రంగా స్పందించింది. మత ఉగ్రవాదులు జరిపిన దారుణ మారణహోమంపై దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అరువై ఏండ్ల కిందట కుదుర్చుకున్న సింధు నదీజలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపి వేయాలని నరేంద్ర మోదీ నాయ క త్వంలోని భారత ప్రభుత్వం నిర్ణయించడం పాక్‌లో కలకలం రేపిం ది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960వ దశకం ఆరంభంలో సింధు నదీజలాల పంపిణీ ఒప్పందం కుదరింది. ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ వాహినులైన సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలను పాకిస్థాన్‌కు, తూర్పు దిశగా ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదీజలాలను భారత్‌కు ప్రత్యేకించారు.

గత అరువై ఏండ్ల కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1965, 1971 కార్గిల్ వంటి ఎన్నో యుద్ధాలు జరిగినా, ముంబై తాజ్ హొటల్‌పై ఉగ్రవాదులు దారుణ మారణహోమం జరిపి ఎందరో అమాయకుల ను కాల్చిచంపినా, పాక్ గూఢచారిసంస్థలతో లష్కరే తోయిబా వంటి మతోన్మాద ఉగ్రవాదులు తెగబడి ఎన్నో హింసాత్మక విధ్వంసక దాడు లు జరిపినా, సింధు జలాల ఒప్పందం చెక్కు చెదరలేదు. అయితే పాక్ ప్రేరణతో పహెల్గాంలో ఉగ్రవాదులు జరి పిన మారణకాండతో దేశమంతా ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. అందుకే ఉగ్రవాద హింసాకాండపై దృఢమైన వైఖరిని భారత ప్రభుత్వం వ్యక్తం చేసింది. కొత్త ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాల య సిబ్బందిని సగానికి సగం తగ్గించింది. సైనిక సలహాదారులను, భారత్‌లో ఉన్న పాక్ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదే శించింది. సరిహద్దుల్లో భారత సైన్యాన్ని సర్వ సన్నద్ధంగా ఉంచింది. దేశంలోని కీలక ప్రాంతా ల్లో నిఘా పెంచింది. సింధు పరీవాహక ప్రాంతం నుంచి లభించే జలాలు పాక్ 'జీవ నాడి' వంటివి. అందుకే తీవ్రవాదం పెరిగిపోతున్న పాక్‌ను కట్టడి చేసేందుకు పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీసే వ్యూహాన్ని అమలు చేసి గుణపాఠం నేర్పాలని ప్రయత్నిస్తున్నది. పాకిస్థాన్ నీటి అవసరాల్లో 76 శాతం సింధు, బియాస్, సట్లెజ్ జలాల ద్వారానే తీరుతున్నాయి. 80 శాతం భూములకు ఈ నదులు జీవ జలాలను అందిస్తున్నాయి. పాక్‌లో 90 శాతం ఆహారోత్పత్తి సింధు నదీజలాల ద్వారానే జరుగుతున్నది. కేవలం 244 మి.మీ. వార్షిక వర్షపాతం గల పాకిస్థాన్‌కు సింధు నదీజలాల ద్వారానే తాగునీరు లభిస్తున్నది. పాకిస్థాన్‌లో దాదాపు 40శాతం శ్రామికులకు ఈ నదీజలాల ద్వారానే ఉపాధి లభిస్తున్నది. పాక్ జాతీయోత్పత్తి జీడీపీలో 24 శాతం సింధు నదీజలాల ఆధారంగా జరిగే ఉత్పత్తి ద్వారానే వస్తున్నది. టర్బేలా, మంగళ వంటి భారీ జలాశయాలు సింధు జలాల ద్వారా నిండుతున్నాయి.సింధు నది కాలువల వ్యవస్థ పాక్‌కు అత్యంత కీలకం. నీటి కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం అధిక నీరు అవసరమయ్యే వరి, గోధుమ వంటి ఆహార పంటలు, పత్తి వంటి వాణిజ్య పంటల సాగువల్ల తరచూ నీటి కొరత ఏర్పడుతున్నది. తీవ్ర నీటి కొరత గల దేశాల్లో పాక్‌ది మూడవ స్థానం అని ఆ సర్వేలో తేలింది. వాతావరణ మార్పుల వల్ల హిమ ఖండాలు కరిగి తొలుత నీటి లభ్యత పెరిగినా తదుపరి కొరత తప్పదు. ఈపరిస్థితుల్లో సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేయడం వల్ల పాక్‌కు 70 శాతంనీటి సరఫరాతగ్గి తీవ్ర ఇబ్బందు లు ఏర్పడుతాయని నిపుణుల అంచనా. పంజాబ్, సింధు వంటి సస్య శ్యామల రాష్ట్రాలు మరు భూములుగా మారవచ్చు. సింధు నదీ పంట కాలువలకు నీటి సరఫరా నిలిచిపోతే పాక్‌లో ఆహారోత్పత్తి పడిపోయి ధరలు, దారిద్ర్యం పెరిగి ఆకలితో అలమటించే దుస్థితి ఏర్పడవచ్చు. పాక్ జనాభాలో 80 శాతం గ్రామీణ ప్రజలు. వారి జీవనోపాధి వ్యవసాయమే. సింధు జలాలు నిలిపివేస్తే వారు ఉపాధి కోసం లాహెూర్, కరాచి, పెషావర్, రావల్పిండి వంటి పట్టణాలకు వలస పోవలసి ఉంటుంది. ఇప్పటికే నీరు, విద్యుత్తు, రహదారులు ఇలా కొరతతో సతమతమవుతున్న ఆ నగరాల ప్రజావసరాలు మరింత దుర్భరంగా మారవచ్చు. సింధు నదీజలాల ద్వారా జరిగే 30 శాతం జలవిద్యుత్తు ఉత్పత్తి బాగా పడిపోయి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసివేస్తే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశమున్నది. ఒక్కసారిగా సింధు జలాలను ఆపివేస్తే ఆ నీటి నిల్వకు అనువైన జలాశయాలు భారత్‌లో లేవు. వానకాలంలో అదనంగా వచ్చే నీటిని నిల్వ చేయడం కష్టం. పడమటి దిశగా వెళ్లే జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించాలంటే ఇంజినీరింగ్ నైపుణ్యాలే గాక సమయం అవసరం. భాక్రానంగల్ తదితర డ్యాంలు తూర్పు దిశగా పారే నీటి నిల్వకే సరిపోతాయి. పల్లపు ప్రాంతాలు ముఖ్యంగా కశ్మీర్‌లో ఎక్కువ భాగం ముంపునకు గురవుతాయి. పాక్‌లో కూడా అత్యవసర పరిస్థితి రావచ్చు. రక్తపుటేరులు, నీరు ఏకకాలంలో ప్రవహించే వీల్లేదని ప్రధాని మోదీ పాక్ నేతలకు గట్టి హెచ్చరిక చేసినా ఫలితం లేకపోయింది. అందుకే సింధు జలాల నిలుపుదల ముందుకు తెచ్చారు. ఉగ్రవాదాన్ని నిరోధించకపోతే సింధు జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తామని కేంద్ర మం త్రి నితిన్ గడ్కరీ కూడా హెచ్చ రించారు. ఇదే జరిగితే పాక్ పొరుగు దేశంగా ఉన్న చైనా సింధు నదికి ఎగువన డ్యామ్‌లు నిర్మించి భారత్‌ను కట్టడిచేసేందుకు ప్రయత్నించవ చ్చు. సింధు జలాలను నిరోధిస్తే పాక్‌కు భారీగా నీటి కొరత ఏర్ప డవచ్చు. పాకిస్థాన్ ఇప్పటికైనా మత చాందసవాదులను పైకి ఎగ దోసి, మత మారణకాండను ప్రజలకు అన్నవస్త్రాలు అందించి, అభివృద్ధి పథంలో పయనిస్తేనే ఉపఖండంలో సుహృద్భావం, శాంతి సాధ్యమవుతుంది.

# ఇన్సూరెన్స్ పాలసీలపై సైబర్ కన్ను



**పాలసీలు, రెన్యువల్స్ పేరుతో మోసాలు**
**డేటా ప్రొవైడర్ల నుంచి పాలసీదారుల సమాచార సేకరణ**
**సైబర్‌క్రైమ్ పీఎస్‌లో పెరుగుతున్న కేసులు**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మీ ఫోన్‌కు ఇన్సూరెన్స్ పాలసీలు, రెన్యువల్ పేరుతో మెసేజ్‌లు వస్తున్నాయా? ఫోన్‌కాల్స్, లింక్‌లు వస్తున్నాయా? అయితే జాగ్రత్త. ఇది సైబర్ దొంగల పని అయ్యే అవకాశం ఎక్కువ. ఏమరుపాటున ఆ లింకులను క్లిక్ చేస్తే ఇక నిండా మునిగినట్లే! అని హెచ్చరిస్తున్నారు సైబర్ క్రైం పోలీసులు. ఇప్పటివరకు వివిధ రూపాల్లో ఆశలు పెట్టి మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ఇప్పుడు బీమా రంగంపైనా వల విసురుతున్నారు. బీమా బదలాయింపులు, సాంకేతిక సమస్యల సాకుతో, రెన్యువల్స్ పేరుతో సైబర్ దొంగలు మోసాలకు పాల్పడుతున్నారు. ప్రముఖ బీమా కంపెనీల పేర్లతో నకిలీ ఈ-మెయిల్స్, మెసేజ్‌లు పంపి డబ్బులు కొల్లగొడుతున్న సంఘటనలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయని సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు. గత మూడు నెలల్లో సైబర్ పీఎస్‌కు వచ్చిన కేసుల్లో ఈ తరహా కేసులు దాదాపు 30శాతం ఉన్నాయని వారు పేర్కొన్నారు. మార్చి నెలాఖరులోగా గడువు ముగుస్తుందంటూ, ఒకవేళ కట్టకపోతే కట్టిన పాత డబ్బులు పోతాయంటూ బెదిరించి వారు పంపే లింక్‌లలో డబ్బులు కట్టాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. ఇలా కట్టి మోసపోయిన బాధితుల్లో ఎక్కువగా విద్యావంతులు, వృద్ధులు ఉండటం గమనార్హం.

ఇలాంటి మోసాలు వారంలో ఒకట్రెండు జరుగుతూనే ఉన్నాయని, ఈ మధ్యలో ఇవి మరిన్ని పెరిగాయని సైబర్‌క్రైం పోలీసులు చెప్పారు. ఇన్సూరెన్స్ వివరాలు, వాటి గడువు, ఇతరత్రా సమాచారం అటు పాలసీదారులకు, ఇటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మాత్రమే తెలుస్తాయి. అయితే సైబర్ నేరగాళ్లు ఈ వ్యక్తిగత సమాచారాన్ని అడ్డదారుల్లో కొనుగోలు చేస్తున్నారు. డేటా ప్రొవైడర్లు, బ్రోకింగ్ కంపెనీలు రూ.10వేల నుంచి రూ.50వేల వరకు డబ్బులు ఇస్తే లక్షలాది మంది పాలసీదారుల వివరాలను అందిస్తున్నాయి.

ఇందులో పాలసీ వివరాలు వాటి గడువు, వాహనాల నంబర్లు, వాటి ఇన్సూరెన్స్ పాలసీలు.. ఇలా పూర్తిగా వ్యక్తిగత వివరాలు ఉంటున్నాయి. ఈ సమాచారంతో సైబర్ నేరగాళ్లు పాలసీదారులకు ఫోన్లు చేస్తూ, మెసేజ్‌లు పంపుతూ కొత్త బీమా, రెన్యువల్‌తో అధిక లాభాలు, బహుమతులు అందుకోవచ్చని ఆశ చూపుతున్నారు. కొంతమంది పాలసీదారులను నమ్మించి బ్యాంక్ ఖాతా వివరాలను సేకరిస్తున్నారు. ఆ తర్వాత వారి అకౌంట్లలో ఉన్న డబ్బులు కొట్టేస్తున్నారు. ఇటువంటి వాటిలో రిటైర్డ్ ఉద్యోగులు, పాలసీ దగ్గరపడి కొన్నిరోజుల్లోనే అయిపోతుందనుకున్నవారు ముందస్తుగా చెల్లిస్తే మీకు బహుమతులు వస్తాయంటూ ఆశపెట్టడంతో వారు ఇలాంటి ప్రలోభాలకు లొంగిపో యి తమ ఖాతల వివరాలు చెబుతున్నట్లు సైబర్ పోలీసులు తెలిపారు.

**వివరాలు అడిగితే మోసమే..!:** సైబర్ నేరగాళ్లు మొదట ఫోన్ చేసి రెన్యువల్స్, పాలసీలపై మాట్లాడి ఆ తర్వాత అవసరమైతే కొత్త పాలసీల విషయాలు చెప్పి అందుకు వారి వ్యక్తిగత వివరాలు అడుగుతున్నారు. అటువంటి సందర్భంలో అలా చేసిన వారు సైబర్ మోసగాళ్లే అని గ్రహించమంటున్నారు సైబర్ పోలీసులు. ఎట్టి పరిస్థితుల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు రెన్యువల్స్, పాలసీ బదలాయింపు పేరుతో పంపే మెసేజ్, ఈ-మెయిల్స్‌లో పేమెంట్స్ లింక్స్ ఇవ్వవని, ఇన్సూరెన్స్ వెరిఫికేషన్ కోసం పాన్, ఆధార్ నంబర్లు, బ్యాంక్ వివరాలు అడగవని, ఇలా అడిగారంటే అది మోసమేనని గుర్తించాలని వారు చెప్పారు.

ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఎలాంటి విషయమైనా సదరు ఏజెంట్‌ను స్వయంగా కలిసి కానీ, లేక సంస్థ ఆఫీసులకు వెళ్లి అక్కడ వివరాలు తీసుకోవాలి తప్ప ఆన్‌లైన్‌లో వచ్చే ఏ మెసేజ్‌లకు స్పందించవద్దని పోలీసులు సూచించారు. మరోవైపు ఎల్ఐసీ ఇండియా యాప్ అని చూపించే ఫేక్ యాప్‌ను మీరు ఉపయోగిస్తే, చూసిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలంటూ ఎల్ఐసీ ఇటీవల నోటీస్ జారీ చేసింది. ఎల్ఐసీ పేరుతో కనిపించే ఇలాంటి యాప్స్ నిజంకాదని తెలిపింది. దీనివల్ల డబ్బులు కోల్పోయే ప్రమాదముందని, ఇలాంటి మొబైల్ యాప్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**ప్రొవైడర్ల నుంచి డేటా కొనుగోలు:** సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి పలు సంస్థలకు చెందిన ఇన్సూరెన్స్ పాలసీలు ఉన్నాయి. పాలసీకి చెందిన డబ్బులు మీ ఖాతాలో జమ చేస్తామంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు అతడి నుంచి రూ.5.81లక్షలు కొట్టేశారు. పాలసీ మొత్తాన్ని జమ చేయాలంటే మీరు కొంత మొత్తాన్ని ఒక అకౌంట్‌లో వేయాలని చెప్పగా.. నేరగాడు సూచించిన ఖాతాకు బాధితుడు ఈ మొత్తాన్ని డిపాజిట్ చేశాడు. ఎన్ని రోజులైనా పాలసీ డబ్బులు రాకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగరంలో సేల్స్‌మెన్‌గా పని చేస్తున్న ఓ యువకుడికి ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నానంటూ ఒకరు కాల్ చేశారు. బీమా పాలసీకి సంబంధించిన డబ్బు కట్టాల్సి ఉందని, లింక్ పంపిస్తే అది క్లిక్ చేసి డబ్బులు కట్టేయాలని చెప్పారు. నిందితుడు బీమా సంస్థ పేరుతో ఏపీకే ఫైల్ పంపాడు. సేల్స్‌మెన్ క్లిక్ చేయగానే యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. ఆ తర్వాత రూ.2.17 లక్షలు ఖాతా నుంచి బదిలీ అయ్యాయి.

# అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు



## ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# ఆన్‌లైన్ వంటను.. లైవ్‌లో రుచి చూడొచ్చు!



న్యూఢిల్లీ: నోరూరించే వంటకాలను టీవీ షోలలో తయారు చేస్తూ ఉంటే, వాటిని చూడటంతో సరిపెట్టుకునే కాలానికి ఇక తెర పడనుంది. టీవీ తెరలపై కనిపించే ఈ వంటకాల రుచిని ప్రేక్షకులు ఆస్వాదించే రోజులు వస్తున్నాయి. ఓహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తయారు చేసిన పరికరం ఈ అనుభూతిని పంచుతుంది. ఈ పరికరంలోని సెన్సర్స్ ఆహారం రుచిని ఎలక్ట్రికల్ సిగ్నల్స్ ద్వారా అంది పుచ్చుకొని రిమోట్ పరికరానికి అందిస్తుంది. ఆ రిమోట్ ఈ సమాచారాన్ని ఉపయోగించుకుని, ఆ ఆహారం రుచులను రసాయనాల రూపంలో వెల్లడిస్తుంది. టీవీ ముందు కూర్చున్న వ్యక్తి కింది పళ్లపై ఓ పరికరాన్ని ఉంచితే, అది జెల్స్ రూపంలో ఈ రసాయనాలను ఆ వ్యక్తి నోటిలోకి పంపుతుంది.

# కాలం అనంతం.. భూమి విశాలం



ఆధునిక మానవుడు అవనీతలంపై అవతరించిన నాటి నుండి కాలానికి ఎదురీదాలని ఎన్నెన్ని సాహసాలు చేస్తూ వచ్చాడో చెప్పలేము. ఎక్కడో తూర్పు ఆఫ్రికా నుంచి తెరలు తెరలుగా, గుంపులు గుంపులుగా మహా నదీనదాలు, సాగరాలు దాటుకుంటూ భూమండలం అంతా విస్తరించిన అతని తెగువనూ, పట్టుదలనూ తలచుకుంటే మనల్ని సంభ్రమాశ్చర్యాలే కాదు, ఉత్తేజోద్వేగాలూ చుట్టుముడతాయి. ఆధునిక మానవుడి ఊహకైనా అందని విషయమిది. చాలామందికి ఒప్పుకో బుద్ధెయ్యదు గానీ వాస్తవం వాస్తవమే! అక్షరాలా ఆఫ్రికా మనందరికీ పుట్టిల్లు! మూడు లక్షల ఏళ్ల నుంచి మన హెూమోసేపియన్ల ప్రయాణం ఇలా ఎక్కడి నుంచి ఎక్కడెక్కడికో కొనసాగుతూనే వుంది. ఇప్పటికీ ఒక్క మన దేశం నుంచే 1.40 కోట్ల మంది విదేశాల్లో పని చేస్తున్నారంటే ఈ ఒరవడి ఎంత తీవ్రమైందో, సహజమైందో చెప్పనక్కరలేదు. గత పదేళ్లలో పద్దెనిమిది లక్షల మంది దేశ పౌరసత్వం వదులు కొన్నారంటే లోకం ఎటువైపు పయనిస్తోందో తెలుస్తూనే వుంది. మధ్యలో ఎన్ని అవాంతరాలో, వాటి నుంచి ఎన్ని అనుభవాలో ఎన్ని సాహసాలో, వాటి వెంట ఎన్ని విజయాలో, విలయాలో ఇవిగాక ఎన్ని ప్రాకృతిక విపత్తులో సామాజిక విప్లవాలో దీన్నంతా "చరిత్ర" అనుకుంటే ఇందు నుంచి ఏ ఒక్కరిని విడదీసి చూడలేము. గుంపులని, తెగలని, జాతులని, కులాలని, మతాలని, సంస్కృతులని, దేశాల్ని మనల్ని మనం ఎంత విడదీసుకున్నా లోతుల్లోకి పోతే మనమంతా కలిసే ఈ చరిత్రను నిర్మించుకున్నాం. మనలో ఒకరు భీరులూ లేరు, మరొకరు మహా వీరులూ లేరు. ఒకరు పరాజితులు, ఇంకొకరు విజేతలు కూడా లేరు. విస్తరణలో, వెతుకులాటలో తప్ప వీటిలో ఆక్రమణలూ లేవు అధిపత్యాలూ లేవు. ఏది మంచో ఏది చెడ్డో విడదీయలేము. ఏది పురోగమనమో, ఏది తిరోగమనమో చెప్పలేము. ఏది అభివృద్ధో, ఏది కాదో తీర్పునివ్వ లేము. మనం స్తబ్దంగానే వున్నామో, పరిగెత్తుతున్నామో అర్థం కాదు. మన కళ్ళ ముందే మహా నాగరికతలు కనుమరుగయ్యాయి. నియంతలూ, చక్రవర్తులూ అనామకులయ్యారు. తత్వవేత్తలు కాలం చెల్లిన వాళ్ళయ్యారు. వాస్తవంగా గోచరిస్తున్నది ఒక్కటే కాల ప్రవాహం! అన్నిటినీ, అందరినీ గర్భస్థం చేసుకోగల అనంత కాల ప్రవాహం. ఈ మహా ప్రయాణంలో అక్కడక్కడ మజిలీలు. అప్పుడప్పుడు మలుపులు. ఇవే మనకు మిగిలిన కొండ గుర్తులు. వాటి చుట్టూనే మనం భ్రమిస్తుంటాం. అడపాదడపా ఆవేశపడుతుంటాం. మధ్య మధ్యలో నిరాశ చెందుతుంటాం. ఉత్తేజాల నిర్వేదాల ఉయ్యాలలో ఈ చివరకు ఆ చివరకు ఊగుతుంటాం. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు" అంటూ వేదనా గీతికలు పాడుతుంటాం. అయినా మనిషికి అంతర్గతంగా ఏ ప్రాణికి లేని అవసరాలున్నాయి. జ్ఞాన తృష్ణ వుంది. అన్వేషణా దాహం వుంది. వాటికి తోడుగా సాహసాలు, త్యాగాలు వున్నాయి. అన్నిటి కంటే మించి అత్యద్భుతమైన ఉమ్మడితనం వుంది. ఇచ్చి పుచ్చుకోవడాలున్నాయి.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవం విస్తరిస్తున్న కొద్దీ, మనిషి జోక్యానికి హద్దులు అంతరిస్తున్న కొద్దీ మానవుడిలో కాలాన్ని సవాలు చేయగల నన్న ధీమా పెరుగుతోంది. తన పయనంలో పరమాణు భాగం కూడా పూర్తికాలేదన్న స్పృహ అతనికి నిద్ర లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అతడు గతాన్ని మరింత తెలివితో, హేతుబద్ధంగా బేరీజు వేయగలడు. సంకుచిత, చాందస ధోరణులన్నిటిని క్రమంగా తిరస్కరించగలడు. శకలీకరణను తోసి రాజని సకలీకరణ వైపు నిగ్రహంతో పయనించగలడు. ప్రకృతితో తన బంధుత్వానికి కొత్త భాష్యం చెప్పుకొని 'ఆకులో ఆకుగా, పువ్వులో పువ్వుగా' మారగలడు. పరాయీకరణ నుంచి సర్వ స్వతంత్రుడిగా మేలుకోగలడు. ఒక మహెూన్నత మానవ ప్రపంచం వైపు నిశ్చయంగా అడుగులు వేయగలడు. అయినా కాలం ప్రవహిస్తూనే ఉంటుంది. అన్నిటిని కడుపులో నిర్మమకారంగా దాచుకుంటూనే వుంటుంది. కొత్త తరానికి పాఠాలు చెబుతూనే వుంటుంది.



# బాల్యంలో చక్కెర నియంత్రణతో మధుమేహానికి చెక్!

న్యూఢిల్లీ: చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు చక్కెరను నియంత్రించడం, ఇంకా చెప్పాలంటే మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్లపాటు చక్కెర తీసుకోవడాన్ని తగ్గిస్తే పెద్దయ్యాక దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ప్రారంభ జీవితంలో చక్కెరను తీసుకోవడం తగ్గిస్తే టైప్-2 డయాబెటిస్ ముప్పును 35 శాతం, రక్తపోటును 20 శాతం తగ్గించవచ్చు. వీటి రాకను కూడా ఆలస్యం చేయవచ్చు. సౌత్ కాలిఫోర్నియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం చక్కెరను తగ్గించడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం 30 శాతం తగ్గింది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి కోలుకుంటున్న సమయంలో యూకేలో చక్కెర రేషన్ కారణంగా దాదాపు 60 వేల మంది ప్రభావితమయ్యారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం రెండేళ్లలోపు చిన్నారులు అదనపు చక్కెర తీసుకోకూడదు. పెద్దలు ఏడు స్పూన్లకు మించి చక్కెర తీసుకోకుండా లక్ష్యం పెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 12 స్పూన్లకు మించి లేదా 50 గ్రాములకు మించి చక్కెర తీసుకోకూడదు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్‌కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయం లో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉ న్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమందిలోనూ కొంత మంది వెనక్కి వెళ్తునవారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు మెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పె రిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. పార్ములా ఈవల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటు న్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాతకూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆ యనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితు లు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఇప్పుడు వారు అధికార పార్టీగా వ్యవహరిస్తున్నారు.

# బీదర్ గ్యాంగ్ కోసం వేట..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు.బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు. 93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్‌లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రావెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటీఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు. వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్ల వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు.ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. నేరేడ్‌మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉ త్తరప్రదేశ్‌కు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాలో ఉండే ఈవ్యక్తి ఆరేళ్ల క్రితం హై దరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్‌తో చేతులు కలిపాడు. షాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌యాదవ్ వద్ద రూ.20వేలకు .32ఎం.ఎం, ఒక తపంచా, 10 బుల్లెట్లు కొన్నాడు. వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. విషయాన్ని గ్రహించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇది జరిగిన 24 గంటల్లోనే కాల్పులు పోలీసులను పరుగులు పెట్టించాయి.

# మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం


**మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్**

**ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉ ండాలి. ఈ పథకానికి అర్హులైఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి,స్వయంసహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరి స్తుంది.అర్హురాలైన ప్రతి మహిళలకూసభ్యత్వం కల్పించిపథక ప్రయో జనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి. ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహా యంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.

# నిబంధనలు పాటించని తాగునీటి శుద్ధి ప్లాంట్లు నిర్వాహకులు..

**భద్రాద్రి,తెలంగాణ దిశ:** వాటర్ శుద్ధి ప్లాంట్ నుంచి కొనుగోలు చేస్తున్న త్రాగునీటి వినియోగం నేడు సర్వసాధారణమైంది ఆరోగ్య రక్షణ దృశ్య ప్రజల తమ దైనందిన జీవితంలో దీన్ని భాగంగా చేసుకుంటున్నారు దాదాపు ప్రతి పల్లెలో కూడాప్లాంట్ వెలిశాయి కొన్నిచోట్ల నీటితోపా టు అనారోగ్యాన్ని కొనుక్కొని వస్తున్నామని విషయాన్ని ప్రజలు గ్రహించడం లేదు మండలంలో కొందరు నిర్వాహకులు నిబంధనలకు తెలియదు ప్రజారోగ్యంతో చెలగాట మాడు తున్నారు నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తున్నారు వేసవిలో మంచి నీటి వినియోగం ఎక్కువగా ఉ ండడంతో మణుగూరు పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది డబ్బాను పట్టణంలో పల్లెల్లో10 నుంచి 15 రూపాయల వరకు విక్రయిస్తున్నారు మణు గూరులో సుమారు 25 కు పైగా మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయివీటిల్లో చాలా వాటికి అనుమతులు లేవు గతంలో నిర్వాహ కులే ఇంటింటికి క్యాన్లు సరఫరా చేసేవారు అలవాటు పడిన తర్వాత చాలాచోట్ల ప్రజలే ప్లాంట్ల వద్దకు వెళ్లి మంచినీరును తీసుకొచ్చుకుం టున్నారు. తాగునీటి సిద్ధి ప్లాంట్ నిర్వాహకులు శుద్ధ జలం ప్లాంట్లు ఏర్పాటుకు బి ఐ ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) అనుమతి తప్పనిసరి క్రమబద్ధీకరిం చుకోవాలి ప్లాంట్ ఏర్పాటు కోసం పక్కా భవనం ఉండాలి ఎటు చూసినా 15 అడుగుల వైశాల్యంతో విశాల గది ఏర్పాటు చేసుకోవాలి నిత్యం గోరువెచ్చని నీటితో క్యాన్లను శుభ్రం చేయాలి నీటిని నింపేందుకు శుద్ధికి వేరువేరు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి శుద్ధి కోసం రసాయనాలు మోతా దుని కలిపేందుకు రెండు ప్రయోగశాలలో తప్పనిసరి ఇందులో రసాయన శాస్త్రం,మైక్రో బయాలజీలో పీజీ పూర్తి చేసిన ఇద్దరు




నిపుణులు ని యమించాలి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ అందులో నీటి పరీక్ష వివరాలు పొందపరచాలి ఆరు నెలలకోసారి ప్రయోగశా లలో శుద్ధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి కానీజిల్లాలో వేళ్ళ మీద లెక్కించగలిగే సంఖ్యలో ప్లాంట్లకే బిఎస్ఐ అనుమతులు ఉ న్నాయి చాలా చోట్ల ఒకే గదిలో ప్లాంట్ నిర్వహిస్తున్నారు మండలం లో ఎక్కడ కూడా గోరువె చ్చనిటిని శుభ్రతకు ఉపయోగించడం లేదు ఫిల్లింగ్ ప్యూరిఫైడ్ కు అన్నిచోట్ల రెండుట్యాంకులు ఉన్నాయి ప్రయోగశాల నిపుణుల మాట నుంచి చేతికిఅందినంత పరిమాణంలో రసాయనాలు కలుపుతున్నారు రిజిస్ట ర్లు నిర్వహణ ఎక్కడ అమలు కావడం లేదు. పర్యవేక్షణ కొరడంటం తో ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు జాడే కరువైంది.

# మున్సిపలిటీలో తొమ్మిది గ్రామాల విలీనం..!




**నర్సంపేట,తెలంగాణ దిశ:** నర్సంపేట మున్సిపాలిటీని విస్తరిస్తూ తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది గ్రామాలను విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది.నర్సంపేట పట్టణ సమీపంలోని మదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం, ముగ్ధంపురం, రాజపల్లి,ముతతోజిపేట, రాజుపేట,రాము లునాయక్ తండా, పర్శనాయక్ తండాలను విలీనం చేశారు.
నర్సంపేటలో ప్రస్తుతం 44 వేల జనాభా ఉండగా విలీన తొమ్మిది గ్రా మాలు కలుపుకొని 60 వేల జనాభా దాటానుందని అధికారులు తెలిపారు. గతంలో గ్రేడ్ 3లో ఉన్నటువంటి మున్సిపాలిటీ గ్రేడ్ 2కు అప్ గ్రేడ్ అయ్యే అవకాశం ఉందని దీనితో కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు వచ్చేవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215